




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 303 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 9 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :303 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 9 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్... ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!

- బెంగళూరులో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- విశాఖకు భారీగా తరలిరానున్న పెట్టుబడులు
- రూ.1500 కోట్లతో సత్వా గ్రూపు మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్
- 10 వేల ఉద్యోగాలతో ఏఎన్ఎస్ఆర్ జీసీసీ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు
- లోకేశ్ ఒక్కరోజు పర్యటనతో 35 వేల ఉద్యోగాల కల్పన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ బెంగళూరులో జరిపిన పర్యటన భారీ విజయాన్ని సాధించింది. ఆయన పర్యటన ఫలితంగా విశాఖపట్నానికి రెండు భారీ ప్రాజెక్టులు రానున్నాయి. ఈ ఒప్పందాల ద్వారా నగరంలో ఏకంగా 35 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు బెంగళూరులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశం ముగిసిన కొద్ది గంటల్లోనే ఆ సంస్థ విశాఖలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. విశాఖలో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1500 కోట్ల వ్యయంతో 'సత్వా వాంటేజ్' పేరుతో ఒక అధునాతన మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సత్వా గ్రూపు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 25 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రేడ్-ఏ ఆఫీసులు, ప్రీమియం నివాస గృహాలు ఈ క్యాంపస్‌లో భాగంగా

వివరాలు 2లో..



# నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా

- నిండిన శ్రీశైలం రిజర్వాయర్
- శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- కృష్ణా జలాలకు హారతి ఇచ్చి గేట్లు ఎత్తిన వైనం
- నీటి వినియోగదారులతో సమావేశం



పెన్ పవర్ డెస్క్:"పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

### గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు

భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద... జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళుతున్నాం.

### రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి

వివరాలు 2లో..

## ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డిపై హత్యాయత్నం కేసు పెట్టాలన్న అనిల్
- తనను కూడా జైలుకు పంపాలని చూస్తున్నారని వ్యాఖ్య

వివరాలు 2లో..



## కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ తప్పించుకోలేరు



- కొడాలి నాని, జోగి రమేశ్, వంశీల అవినీతిని బయటపెడతామని కొల్లు రవీంద్ర హెచ్చరిక
- ఏపీ లిక్కర్ స్కామ్‌పై తీవ్ర ఆరోపణలు
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- ఢిల్లీలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్
- ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీతో వైఎస్సార్ ప్రజల మనసు గెలిచారన్న ముఖ్యమంత్రి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్సార్ ఆశయమని వ్యాఖ్య
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని స్పష్టీకరణ
- మాజీ ప్రధాని చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయనకూ నివాళులు



పెన్ పవర్ డెస్క్:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ తన సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, జలయజ్ఞం, ఔటర్ రింగు రోడ్డు, పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాల

వివరాలు 2లో..

## సుపరిపాలనలో తొలి అడుగు... ఇది ఆరంభం మాత్రమేనన్న పరిటాల శ్రీరామ్

- ధర్మవరంలో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలనను వివరించిన పరిటాల శ్రీరామ్
- పథకాలపై ప్రజల సంతృప్తి... రేషన్ కార్డుల సమస్యపై కొందరి ఫిర్యాదు
- సమస్యలు పరిష్కరిస్తామని గ్రామస్థులకు శ్రీరామ్ హామీ
- గత పాలనపై విమర్శలు... అమరావతి, పోలవరం పనులపై హర్షం



పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో ప్రజలు చూసిన అభివృద్ధి కేవలం ఆరంభం మాత్రమే నని, రాబోయే నాలుగేళ్లలో ఊహించని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలంలోని

వివరాలు 2లో..

## భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- భద్రాచలం ఈవో రమాదేవిపై దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం
- దేవాలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని స్ట్రాంగ్ వార్నింగ్
- ఏపీలోని పురుషోత్తపట్నంలో భూ ఆక్రమణలను అడ్డుకున్న ఈవో
- గ్రామస్థుల దాడిలో స్పృహ కోల్పోయిన ఈవో రమాదేవి
- విషయంలో జోక్యం చేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుకు మంత్రి విజ్ఞప్తి
- భద్రాచలం ఆసుపత్రిలో ఈవోకు కొనసాగుతున్న చికిత్స




పెన్ పవర్ డెస్క్:భద్రాచలం రామాలయం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈవోలపై దాడులు

వివరాలు 2లో..

## తండ్రిని మించిన తనయుడు జగన్.. మళ్లీ అధికారంలోకి వస్తాం

- కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపులకు పాల్పడుతోందన్న వైవీ
- కూటమి అరాచకాలపై పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- తండ్రిని మించిన సంక్షేమాన్ని జగన్ అందించారని కితాబు



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకే అధికారాన్ని వినియోగిస్తోందని, వారి పాలనలో అరాచకం కొనసాగుతోందని వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా విమర్శించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. దివంగత నేత వైఎస్సార్‌ను స్మరించుకుంటూ, ఆయన రెండు

వివరాలు 2లో..

# ఏపీకి మూడు కొత్త బోర్డులు..



## కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు కీలక వినతులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మూడు ప్రధాన వ్యవసాయ బోర్డులను ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో

వివరాలు 2లో..

- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో అచ్చెన్నాయుడు భేటీ
- గుంటూరు, శ్రీకాకుళం, చిత్తూరులకు వ్యవసాయ బోర్డుల ప్రతిపాదన
- విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళంలో అగ్రికల్చర్ యూనివర్సిటీకి విజ్ఞప్తి

## ఎడిటర్ వ్యూ

# హీటెక్కిన తెలంగాణ రాజకీయాలు.. స్థానిక ఎన్నికల కోసమేగా?

తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

**ఢిల్లీకి మూటలంటూ...**

అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు.

**చెల్లి ఎపిసోడ్ తో ఫ్రస్టేషన్ లో...**

అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. మొత్తం మీదస్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈరకమైన సవాళ్లు, ప్రతి సవాళు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎక్కువయ్యాయన్నది వాస్తవం.

# నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా

- మొదటి పేజీ తరువాయి

నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది.

**పోలవరం వల్లే సీమకు నీళ్లు**

2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి...ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు... అని సీఎం చంద్రబాబు వివరించారు.

# ఏపీకి మూడు కొత్త బోర్డులు..

- మొదటి పేజీ తరువాయి

మిర్చి బోర్డు, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డు, చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో పాటు, విభజన చట్టంలోని హామీ మేరకు శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యంగా, తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలను అచ్చెన్నాయుడు కేంద్రమంత్రికి వివరించారు. మార్కెట్‌లో ధర కిలోకు రూ. 8కి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ. 12 నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తోందని, ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు.అలాగే, వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ పథకం కింద రాయితీని పెంచాలని, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అచ్చెన్నాయుడు చేసిన వినతులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# ప్రసన్నను చంపేందుకే 200 మందితో దాడి చేశారు

నెల్లూరు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని హత్య చేసేందుకే ఆయన ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. సుమారు 200 మంది మారణాయుధాలతో దాడికి పాల్పడ్డారని, ఈ ఘటన వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నారని ఆయన ఆరోపించారు.

ఈ ఘటనపై ప్రసన్నకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కలిసి జిల్లా ఏఎస్పీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రసన్నను హతమార్చేందుకే 200 మందికి పైగా దుండగులు పెద్ద పెద్ద మారణాయుధాలతో ఇంటిపై దాడి చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఆయన తల్లి షాక్‌కు గురయ్యారు. ఆమెకు ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యత వహించేవారు?" అని అనిల్ ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ ప్రభాకర్ రెడ్డితో పాటు వారి అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు."నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు. నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. క్వార్ట్జ్ విషయంలో నన్ను జైలుకు పంపిస్తే, నా తర్వాత మొదట జైలుకు వెళ్లేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే" అంటూ అనిల్ కుమార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కూడా మాట్లాడుతూ.. ప్రసన్నకుమార్ రెడ్డిని అంతం చేయాలనే పథకంతోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు. దేవుడి దయవల్లే ఆయన ప్రాణాలతో బయటపడ్డారని, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. టీడీపీ నేతలు విష సంస్కృతికి తెరలేపారని ఆయన విమర్శించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు... ఇది ఆరంభం మాత్రమేనన్న పరిటాల శ్రీరామ్

- మొదటి పేజీ తరువాయి

చిగిచెర్ల గ్రామంలో మంగళవారం నాడు 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నాగేంద్రతో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ, ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి పరిటాల శ్రీరామ్‌కు సానుకూల స్పందన లభించింది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చాలా వరకు తమకు అందుతున్నాయని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా, తమ పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే, కొంతమంది తమకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని శ్రీరామ్ వారికి భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఏడాది పాలనపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మేము కేవలం చేసినవి చెప్పుకోవడానికే

రాలేదు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టాం" అని తెలిపారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలనతో రాష్ట్రం తిరోగమనంలోకి వెళ్లిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి బాట పట్టించారని ప్రశంసించారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ తప్పించుకోలేరు

గత ప్రభుత్వంలో కృష్ణా జిల్లాను సర్వనాశనం చేసి, వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ మంత్రులు కొడాలి నాని, జోగి రమేశ్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారి అవినీతి బాగోతాలను త్వరలోనే ఆధారాలతో సహా బయటపెట్టి, దోచుకున్న సొమ్మంతా కక్కిస్తామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ అని, దాని పుట్టను కదిపితే అందరి బండారం బయటపడుతుందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

మంగళవారం కృష్ణా జిల్లా నాగాయలంక మండలం సోర్లగొంది గ్రామంలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, ప్రజల సంపదను దోచుకున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాను కొడాలి నాని, జోగి రమేశ్, వల్లభనేని వంశీ ముఠా ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో సర్వనాశనం చేశారు. వారి అవినీతి చిట్టాను ఆధారాలతో సహా సిద్ధం చేస్తున్నాం. త్వరలోనే ప్రజల ముందుంచి,

వారి నుంచి ప్రతి పైసా కక్కిస్తాం" అని హెచ్చరించారు."వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం. ఇప్పుడు చీమల పుట్ట కదిలింది, అందరి పేర్లు ఒక్కొక్కటిగా బయటకొస్తాయి" అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక కొందరు ప్రజల్లో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని, వారి ఆటలు సాగవని అన్నారు. గాడి తప్పిన పాలనను తాము నెల రోజుల్లోనే సరిదిద్దామని, ఒకటో తేదీనే జీతాలు, పింఛన్లు అందించి సుపరిపాలనకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

# ఢిల్లీలో వైఎస్సార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు

- మొదటి పేజీ తరువాయి

ద్వారా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలన్నదే వైఎస్సార్ ఆశయమని, ఆయన కలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా చంద్రశేఖర్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ నేతగా కీలక విధాన నిర్ణయాల్లో పాలుపంచుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేశ్ బెంగళూరు టూర్ సక్సెస్... ఒక్కరోజులో విశాఖకు రెండు భారీ ప్రాజెక్టులు!

- మొదటి పేజీ తరువాయి

ఉంటాయి.ఇదే పర్యటనలో భాగంగా, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటులో పేరొందిన ఏఎన్ఎస్ఆర్ సంస్థతో కూడా ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో 10 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేసింది.

# భద్రాచలం ఆలయ ఈవోపై దాడి.. కబ్జాదారులకు మంత్రి కొండా సురేఖ గట్టి హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

చేయడం సరికాదని, ఇలాంటివి పునరావృతమైతే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాచలం దేవాలయ భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకునేందుకు ఈవో రమాదేవి మంగళవారం తన సిబ్బందితో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో అక్కడి గ్రామస్థులు కొందరు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె స్పృహతప్పి పడిపోయారు. వెంటనే సిబ్బంది ఆమెను భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడే చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశం కావడంతో, మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా ఉన్న ఈ భూముల వివాదాన్ని పరిష్కరించి, ఆలయ ఆస్తులను కాపాడాలని కోరారు.

# తండ్రిని మించిన తనయుడు జగన్.. మళ్లీ అధికారంలోకి వస్తాం

- మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సుబ్బారెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చిన ఘనత వైఎస్సార్‌దేనని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ఆయన పాలన సాగించారని గుర్తు చేసుకున్నారు.

వైఎస్సార్ ఆశయాలను ఆయన తనయుడు జగన్ పది అడుగులు ముందుకు తీసుకెళ్లారని సుబ్బారెడ్డి ప్రశంసించారు. తండ్రిని మించిన సంక్షేమాన్ని అందించి, విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని తెలిపారు. వైఎస్సార్, జగన్ ఇద్దరూ 'రైతే రాజు'గా ఉండాలనే లక్ష్యంతో పాలన అందించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను సమష్టిగా తిప్పికొట్టి, మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# గతంలో ప్రసన్నకుమార్ రెడ్డి నాపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు: అనిత



టీడీపీ మహిళా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ప్రసన్న కుమార్‌ను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ అధినేత జగన్‌కు ఆమె సూచించారు. మహిళలను అగౌరవపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని, దీనిపై జగన్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

విజయనగరం జిల్లా బొబ్బిలి పర్యటనలో భాగంగా ఆమె 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మహిళా ఎమ్మెల్యేలను మరింత గౌరవించాల్సింది పోయి, ఇలా అనుచితంగా మాట్లాడటం దుర్మార్గం. దమ్ముంటే ఆ వ్యాఖ్యల వీడియోను తన తల్లికి, భార్యకు, బిడ్డకు చూపించాలి" అని ప్రసన్న కుమార్‌కు అనిత సవాల్ విసిరారు. గతంలో తనపై కూడా ప్రసన్న కుమార్ ఇలాగే ఇష్టానుసారంగా మాట్లాడారని ఆమె గుర్తుచేశారు.వైసీపీలో మహిళలను అగౌరవపరిచే సంస్కృతి ఉందని, సజ్జల రామకృష్ణారెడ్డి మొదలు అనేక మంది నేతలు మహిళలను కించపరిచేలా మాట్లాడారని ఆమె విమర్శించారు. "సొంత తల్లిని, చెల్లిని గౌరవించని జగన్‌కు రాజకీయ విలువలు ముఖ్యమా? ఈ తరహా వ్యాఖ్యల వల్లే మహిళలు రాజకీయాల్లోకి రావాలంటే భయపడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో శాంతిభద్రతలను గాలికొదిలేశారని, ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీస్ శాఖలో మార్పులు తెస్తున్నామని అనిత తెలిపారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని, గంజాయి కేసుల్లో పట్టుబడిన వారి ఆస్తులను సైతం జప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు




## సుపరిపాలనలో "తొలి అడుగు"

**- తునిలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే దివ్య పర్యటన**

కాకినాడ/తుని, పెన్ పవర్, జూలై 8 : ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం తుని పట్టణంలోని 11, 12, 13వ వార్డులలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం సందర్భంగా మంత్రి పార్థసారథి, తుని ఎమ్మెల్యే యనమల దివ్య కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా సమావేశమై, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పథకాల అమలుపై సమీక్ష నిర్వహిస్తూ, ప్రజల అవసరాలు, అభిప్రాయాలను యధాస్థితిలో ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విశేష స్పందన తెలియజేశారు.

## టూరిజం అభివృద్ధికి టెండర్లు



**- కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం పెన్ పవర్ జూలై 8 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికై గోదావరి నది తీరం వెంబడి ఆరు అడ్వెంచర్ టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలవడం జరి గిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ పర్యాటక రంగ, అడ్వెంచర్ టూరిజం ఏజెన్సీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించి టెండర్ ప్రతి పాదనలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి తీరం వెంబడి దిండి గ్రామంలో మూడు పాయింట్లు దిండి-అంతర్వేది మధ్య ఒక పా యింట్ను అంతర్వేదిలో ఒక పాయింట్ ఆత్రేయపురంలో మరొక పాయింటును ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క పాయింట్లలో ఏజెన్సీలు వాటర్ యాక్టివిటీ అడ్వెంచర్ కార్యక్రమాల విధివిధానాలపై సమగ్ర ప్రతిపాదనల అంచనా వ్యయాలతో నివేదిక రూపొందించుకొని ఈ నెల 15వ తేదీన హాజరు కావాలని ఆయన ఆదేశించారు. సీ ప్లేన్, బోటింగ్ అక్టివిటీ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలపై మూడు ఏజెన్సీలు స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. అడ్వెంచర్ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, స్టాండర్డ్ ఆఫ్ ఆపరేషన్, సెక్యూరిటీ పరంగా తీసుకునే భద్రతా ప్రామాణిక చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా అవసర మైన భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలతో కూడిన, కార్యాచరణ ప్రణా ళికలు గూర్చి కూడా నివేదికలను పొందుపరచాల న్నారు. ఫ్రీక్ అవుట్ ఏజెన్సీ దిండిలో మూడు పాయింట్లను ఎంపిక చేసిందన్నారు. ఆత్రేయపురం శివ శంకర వాటర్ స్పోర్ట్స్ వారు ఆత్రేయపురంలో ఒక పాయింట్ను, అంతర్వేది బోటింగ్ వారు ఒక పాయింట్ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరి పాలనాధికారి కే కాశీ విశ్వే శ్వరరావు, మూడు కంపెనీల ప్రతినిధులు పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి అన్వర్, పర్యాటక శాఖ బో టింగ్ అధికారి గంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తీరు మారని ప్రభుత్వ విధానాలు

- అధోగతిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ
- వారం నుంచి మంచి నీటి సమస్య, పిల్లలకు అందని పౌష్టికాహారం





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 8 :** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విధానాలు మాత్రం మారలేదు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా ప్రభుత్వ పాఠశాలలకు పక్కా బిల్డింగులు నిర్మించి తమ పార్టీ రంగులను వేయించారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీపడే విధంగా బూట్లు, యూనిఫాం, బుక్స్, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేసి ఔరా అనిపించారు. కానీ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు వారిని తీర్చిదిద్దేందుకు కావలసిన ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువులో వెనుకబడ్డారు అనేది నగ్న సత్యం. అయితే 2024 లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాలల్లో రాజకీయరంగులు ఉండరాదని నీతులు వల్లివేస్తూ బిల్డింగులకు వేసిన రంగులను మార్చగలిగారు. దీంతో బిల్డింగులకు పట్టిన రాజకీయ కంపును తొలగించి, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేసి శభాష్ అనిపించుకున్నారు. కానీ ఉపాధ్యాయుల కొరతతో వైసిపి గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన విద్యను మాత్రం అందించలేక పోయింది. ప్రస్తుతం ఎన్ డి ఏ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తుంది. బిల్డింగ్ రంగులు మారాయి గాని, ప్రభుత్వం తరువాయి 4లో..





## కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

### ఎన్ని ఆటంకాలు కలిగించిన అభివృద్ధి.. సంక్షేమం ఆపలేరు

**కె.గంగవరం పెన్ పవర్ జూలై 8 :** జగన్ ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని, ఫ్యాక్షనిజం కు వంత పాడుతూ జైలు యాత్రలు చేస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు విమర్శించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇరువురు రామచంద్రపురం లోని 7,8,9 వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ముందుగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం






అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇచ్చామన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ కూటమి విజయంతో పిల్లిలా మారిపోయారన్నారు. గత ఐదేళ్లలో కృరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లే కే పరిమితం చేశారని అయినా బుద్ధి తరువాయి 4లో..

## గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు

**550 క్వింటాళ్ల విత్తనాల పంపిణీ : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం**





**దేవీపట్నం/రంపచోడవరం, పెన్ పవర్, జూలై8 :** ఏజెన్సీలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అన్ని విధాలుగా సహకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మండపంలో ఏజెన్సీలోని ఏడు మండలాలకు చెందిన ప్రైమరీ సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూఏజెన్సీలోని గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో 550 క్వింటాళ్ల వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కోతుల ఉధృతి నుంచి పంటలను రక్షించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి గ్రామంలో 50 ఎకరాల్లో బయో ఫెన్సింగ్ ఏర్పాటుకు పూనుకున్నామని వివరించారు. అలాగే గిరిజన రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాల అందుబాటును కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద జాబితాలో పేర్లు లేకపోతే ఆధార్,పాస్‌బుక్ జిరాక్స్‌లు సమర్పించి ఈ నెల 13లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జీడి మామిడి తోటల అభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మట్టి నమూనాలు సేకరించి టెస్టులు నిర్వహించి భూమి వినియోగాన్ని మెరుగుపరచనున్నట్టు వివరించారు. పశుసంవర్ధక,ఉద్యానవన శాఖల పనితీరుపై కూడా సమీక్ష చేపట్టి, అమలవుతున్న పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,అసిస్టెంట్ డైరెక్టర్ గణేష్,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి,కే సావిత్రి,మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం సాగుకు మేలైన పద్ధతులపై అవగాహన

**నేడు వెంకట్రామన్నగూడెంలో రైతు సదస్సు**





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 8 :** పశుగణాభివృద్ధితో పాటు మేలురకం పశుగ్రాసాల సాగు ద్వారా అధిక పాల ఉత్పత్తి, పునరుత్పత్తి సామర్థ్యం పెంపుదలకు ఈ నెల 14 తేది వరకు నిర్వహించే పశు గ్రాసవారోత్సవాలను సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలను పశువైద్య శాలలు లేక రైతుసేవ కేంద్రాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. పశు పోషకులకు మేపుఖర్చు తగ్గించేందుకు 100 శాతం రాయితీపై బహు వార్షిక పశుగ్రాసాలను అభివృద్ధి చేసుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లాలో 2 వేల ఎకరాలు విస్తీర్ణంలో సాగుచేయ్యాలని లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. స్వంత భూమి కలిగిన యస్.సి., యస్.టి కుటుంబాలు, చిన్న, సన్నకారు రైతులు 10 సెంట్ల నుండి 50 సెంట్ల విస్తీర్ణంలో మేలు జాతి పశుగ్రాసాలైన సూపర్ నేపియర్, సిం3, సిం4,సిం5 పెంచినట్లయితే 10 సెంట్లకు రూ.6,599, 20 సెంట్లకు రూ.13,195, 30 సెంట్లకు రూ.19,795, 40 సెంట్లకు రూ.26,394, 50 సెంట్లకు రూ.32,992 చొప్పున జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. పశుగ్రాసవారోత్సవాల సందర్భంగా బుధవారం 9వ తేదీ ఉదయం 10.30 గంటలకు తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్నగూడెంలో నిర్వహించనున్న జిల్లా గేదెల పరిశోధనా కేంద్రంలో మేలుజాతి పశుగ్రాసాల ప్రదర్శన, పాడిరైతులకు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొననున్నారు. ఈ అవగాహన సదస్సులో పాడి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వరదలను ఎదుర్కొందాం

**అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్**




**కుక్కునూరు,వెలేరుపాడు/జూలై 8 :** తుఫానులు వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెత్రి సెల్వి ఆదేశించారు. రానున్న మూడు రోజులలో భద్రాచలం నుండి 9 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలయ్యే అవ కాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మంగళవారం వేలేరుపాడు తాహసిల్దార్ కార్యాలయంలో వరదలపై ముందస్తు ప్రణాళిక సమావేశంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. పెద్దవాగు, ఎద్దువాగుల నుండి కుక్కునూరు, వేలేరుపాడు మండ లాలకు వరద ముంపు ప్రభావం పొంచి ఉన్నందున,అప్రమత్తంగా ఉండాలన్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీకి ముందుగానే అధికారులు సహాయక చర్యలకు సిద్ధం కావాలని,ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించ కుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రమాద ప్రాంతాలలోని గర్భిణీలు,పిల్లలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో అత్యవసర సమయంలో పంపిణీ నిమిత్తం మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధం చేయాలనీ పౌర సరఫరాల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాలలో వినియోగం నిమిత్తం బోట్లను సిద్ధం చేయాలనీ మత్స్య శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని,వరద ముంపు ప్రమాద గ్రామాలలో,వరద పునరావాస కేంద్రాలలో దోమల నిర్మూలనకు ఫాగ్గింగ్ చేయించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఆర్డీఓ రమణ, డిఆర్డిఏ పీడీ కె. విజయరాజు,ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు డిపిఓ కె.అనురాధ,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, గృహనిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ,డిఎస్ పి వెంకటేశ్వరరావు, తాహసిల్దార్ డి.వీ. సత్యనారాయణ ప్రభృతులు పాల్గొన్నారు.



## నీటి కోసమే పోరాటం

**మంచినీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల ధర్నా**



**చింతూరు, పెన్ పవర్, జూలై 9 :** చదలవాడ పంచాయతీలో తులసిపాక, లక్కవరం, శిరసనపల్లి గ్రామాల మహిళలు త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేతిపంపులు, నీటి ట్యాంకులు, మోటర్లు పనికిరాకపోవడం, ఎర్రటి నీరు రావడం వంటి సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో మంగళవారం ఖాళీ బిందెలతో గ్రామ సచివాలయం ఎదుట ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఇదేనా సుపరిపాలన అని మండిపడ్డ ఐద్వా మండల అధ్యక్షురాలు మడివి శ్రీదేవి ఇంటింటికీ నీళ్లు, ఉచిత బస్సు, గ్యాస్, మహిళల పసుపు కుంకుమ డబ్బులు వాగ్దానాలన్నీ కేవలం ప్రచారానికే పరిమితం అయ్యాయన్నారు. త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ ధర్నాకు గిరిజన సంఘం నాయకులు కలుముల మల్లేష్, మడకం రామారావు మద్దతు తెలపగా, గ్రామస్తులు, ఐద్వా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవాలు



**శంఖవరం, పెన్ పవర్, జూలై 8 :** శంఖవరం మండలంలోని కొంతంగి కొత్తూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన ప్రజల కోసం అందించిన సేవలను, సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా పలువురు నాయకులు గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, జయంతి వేడుకలను జరిపారు.ఈ కార్యక్రమంలో యూజెపురం గ్రామ సర్పంచ్ నడిగట్ల త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యుడు సింహాద్రి, ఉప సర్పంచ్ నూకరాజు మంగారవు తదితరులు పాల్గొన్నారు. స్థానిక వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

### తోట శ్రీను, సిఐటియు మండల నాయకులు



**ఎటపాక ,పెన్ పవర్,జూలై 09 :** నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఈ నెల తొమ్మిదో తారీఖున జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు తోట శ్రీను పిలుపు ఇచ్చారు. కార్మిక సమ్మె నుఉద్దేశించి తయారుచేసిన బుక్లెట్లను, కరపత్రాలు మండలంలో పలచోట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు తోట శ్రీను మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక వర్గ హక్కులను సౌకర్యాలను కాల రాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా కార్మికులకు ప్రశ్నించే హక్కు, పోరాడే స్వేచ్ఛ ఉండవని, పని గంటల పెరిగి కార్మికులు వెట్టి చాకిరీ చేయాల్సి వస్తుందని అన్నారు. కార్మికులు ఐక్యంగా తిరుగుబాటు చేయకపోతే ఈ లేబర్ కోడ్ లు కార్మికులకు మరణ శాసనాలు అవుతాయని అన్నారు . సంఘటిత అసంఘటిత కార్మికులందరూ 9న జరిగే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పులుసు బాలకృష్ణ, నూతలపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లొల్ల గ్రామంలో ఉద్యానవనం కార్యక్రమం ఘన ప్రారంభం



**ఆత్రేయపురంపెన్ పవర్ జూలై 9 :** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పొలాల్లో పూలు, పండ్ల మొక్కలు నాటి ఉద్యానవనాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండల పరిధిలోని లొల్ల గ్రామ పంచాయతీలో మంగళవారం ఉదయం ఉద్యానవనం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధం అధ్యక్షతన నిర్వహించగా, రైతు కల్లూరి లక్ష్మీనారాయణ పొలంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పంపిణీతోపాటు వాటి సంరక్షణకు కావలసిన అవగాహన కూడా రైతులకు కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్, కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, వేతన శ్రామికులు పాల్గొన్నారు. పథకాన్ని ఉపయోగించుకుని రైతులు తమ పొలాల్లో పండ్ల తోటలు ఏర్పరచుకోవాలని, తద్వారా భవిష్యత్‌లో స్థిర ఆదాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉపాధిని కల్పించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి, ఫలవంతమైన సాగు లక్ష్యంగా ఈ ఉద్యానవనం కార్యక్రమం కొనసాగుతుందని ఎంపిడిఓ వెంకటరామన్ అన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

### అన్నదాత సుఖీభవ జాబితాలో

## లేని రైతులు నమోదు చేయించుకోండి

### వ్యవసాయ అధికారి శివ శ్రీనివాస్



**అడ్డతీగల, పెన్ పవర్, జూలై08 :** మంగళవారం అడ్డతీగల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి, జాబితాలో లేని రైతులు ఉన్నట్లయితే సంబంధిత సచివాలయ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసినట్లయితే,గ్రీవెన్స్ ద్వారా వారి సమస్యలను ఆన్లైన్లో పరిష్కరించుకోవచ్చని, ఈ ప్రక్రియను ఈనెల 13వ తారీకు లోపు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.శివ శ్రీనివాస్ తెలియజేశారు.

### పీ4 కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడులో

# జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పర్యటన






**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 8 :** ప్రత్తిపాడు పంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీలో జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పీ4 కార్యక్రమంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 పథకం క్రింద గుర్తించిన ఒక కుటుంబాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా కలసి వారి జీవన పరిస్థితులు, అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పీ4 పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వ సేవలు చేరుస్తామని, వారికి మద్దతుగా అధికారులు దత్తత తీసుకుంటారని తెలిపారు. కాకినాడ జిల్లాలో కలెక్టర్ నుండి పంచాయతీ కార్యదర్శుల వరకు ప్రతి స్థాయి అధికారి తమ నియోజిత గ్రామాల్లో ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకుని వారికి అన్ని విధాల సహాయం అందించనున్నట్లు చెప్పారు. కలెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లావ్యాప్తంగా దాదాపు లక్ష కుటుంబాలను 'బంగారు కుటుంబాలు' గా గుర్తించి, వచ్చే ఆగస్టు 15 నాటికి వారికి ప్రత్యేకంగా చేయూత ఇవ్వనున్నారు. ముందుగా కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా ప్రత్యేక అధికారి ఏ. శ్రీనివాసరావు, ఎమ్‌డిఓ ఎమ్‌విఆర్ కుమార్ బాబు, తహసీల్దార్ సూర్యప్రభ, డిప్యూటీ ఎంపీడీఓ కాశీ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాలలు, కళాశాలల సమీపంలో

# మత్తుపదార్థాల విక్రయంపై పోలీసుల దాడులు




**రావులపాలెం,పెన్ పవర్ జూలై 8 :** అంబేద్కర్ కోనసీమ జిల్లా,రావులపాలెం మండల పరిధిలో మత్తుపదార్థాల అక్రమ విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు దృష్టి సారించారు. విద్యార్థులకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని కల్పించేందుకు స్కూల్స్, కాలేజీలకు 100 మీటర్ల పరిధిలో గల బడ్డీ షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను రావులపాలెం సీఐ ఎం. శేఖర్ బాబు స్వయంగా పర్యవేక్షించారు. వారి నేతృత్వంలో మంగళవారం పోలీసులు పలు షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని దుకాణాల్లో సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా వంటి మత్తుపదార్థాలు భద్రపరచినట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని, సంబంధిత షాపు యజమానులపై నిబంధనల మేరకు జరిమానాలు విధించారు. సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ, "పాఠశాలలు, కళాశాలల సమీపాల్లో మత్తుపదార్థాల విక్రయాన్ని ఏమాత్రం సహించం. ఇదొక తీవ్ర సామాజిక సమస్య. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటాం," అని అన్నారు. ప్రజలు కూడా ఈ చర్యల్లో భాగస్వాములు కావాలని, ఎక్కడైనా ఇలాంటి అక్రమ విక్రయాలు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కోకో మొక్కలను నాటిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 8 :** రైతులందరూ అంతర పంటలను పండించేందుకు ముందుకురావాలని ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందుస్తుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని పోతాయిలంక గ్రామంలో, ముత్యాల సత్యనారాయణ తోటలో కోకో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, ఉపాధి హామీ పథకాన్ని ఉద్యాన శాఖతో అనుసంధానం చేస్తూ, రైతులకు ఆదాయాన్ని పెంచే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతోందని అందులో భాగంగా కోకో, తీపి నారింజ వంటి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అంబాజీపేట మండలంలో మొత్తం 73.5 ఎకరాలలో, 41 మంది రైతులకు, 1146 కోకో మొక్కలు పంపిణీ చేయబడతాయి. ఇందుకు అవసరమైన రూ. 73,06,270 ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. రైతులందరూ వరిపంటలకు ప్రత్యామ్నాయంగా అంతర పంటలు కోకో వంటి పంటలు తీసుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించి, ఆదాయం పెంచుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతు కుటుంబాలకు ఆర్థికంగా నిలకడనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ రాష్ట్ర డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొంతుపెదబాబు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, ముత్యాల జమ్మీలు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, అరిగెల సూరిబాబు, గూడాల ఫణి, నాగాబత్తుల సుబ్బారావు, రవణం రాము, నందెపు చిన వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ, పేరాబత్తుల పెద సుబ్బరాజు, కొప్పనీడి ఈశ్వరరావు, ఏ.పి.ఓ అడపా కృష్ణ, హార్టికల్చర్ అధికారులు, ఫిల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ 76వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై8 :** మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని దేవీపట్నం మండలంలోని పలు ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కొండమొదలు, ఆర్అండ్ఆర్ కాలనీ, ఇందుకూరు పేట సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వైయస్ విగ్రహాలకు పాలభిషేకం నిర్వహించి, పుష్పమాలలు అలంకరించి,కేక్ కటింగ్ చేసి,నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల నాయకులు కందుల బాబ్జి,ఎంపీపీ కుంజం మురళి, జడ్పీటీసీ సభ్యురాలు శిరసం సత్యవేణి పెద్దబ్బులు,వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, నేతృత్వంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ... వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రారంభమైన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచాయి. ఆరోగ్యం, విద్య,వ్యవసాయం రంగాల్లో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో మందికి జీవితాంతం ప్రయోజనం కలిగించాయి అని అన్నారు.వైయస్సార్ జీవితం, ప్రజలపట్ల ఆయన చూపిన నిబద్ధత, సంక్షేమ పథకాల పట్ల అంకిత భావం నేటితరం నాయకులకు ప్రేరణగా నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని నాయకులకు సంఘీభావం తెలిపారు.

# మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమంపై సమావేశం



**వై రామవరం, పెన్ పవర్, జూలై 8 :** మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం నిర్వహణపై మంగళవారం ఎం ఆర్ సి లో సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు. ఈనెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం ఏ విధంగా నిర్వహించేది ప్రధానోపాధ్యాయులకు సమావేశంలో తెలియజేయడం జరిగింది అన్నారు. ఆన్లైన్ లో ఏ విధంగా కార్యక్రమం అప్డేట్ చేయాలో తెలియజేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే తాతబ్బాయి దొర, అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తీరు మారని ప్రభుత్వ విధానాలు



**(3వ పేజీ తరువాయి)** తీరుమారలేదు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 825 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి విద్యాబుద్ధులు నేర్పించేందుకు కనీసం 34 మంది ఉపాధ్యాయులు అవసరం ఉంది. కానీ ప్రస్తుతం కేవలం 12 మంది మాత్రమే బోధనా సిబ్బంది ఉన్నారు. ఇటీవల బదిలీల ప్రక్రియలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీ కావడంతో సబ్జెక్టులకు ఉపాధ్యాయుడు లేని జీరో తరగతి లు ఏర్పడ్డాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం మళ్లీ మరో 5గురిని డిప్యూటేషన్ పై వెనుకకు రప్పించారు. పి ఈ టి పోస్ట్ ఖాళీ గానే ఉంది. ముఖ్యంగా హిందీ, మ్యాథ్స్ ఉపాధ్యాయుల అవసరం ఉంది. ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే విద్యార్థులు స్కూలుకు వచ్చారు, వెళ్లారు అనే చందానే ఉంటుంది కానీ కొత్తగా నేర్చుకునేది ఏమీ ఉండదు. అమ్మ ఒడి పథకంతో ప్రభుత్వ పాఠశాలను పరిపుష్టం చేద్దామని ప్రభుత్వానికి ఆశ తప్ప, విద్య నేర్పడానికి ఉపాధ్యాయులు లేని పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు ఏ తల్లిదండ్రి తమ పిల్లల భవిష్యత్తును అంధకారంలో తోయాలని చూడరు. ఇక పాఠశాలలో మౌలిక వసతులు కల్పన అంతంత మాత్రమే. విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించలేని పరిస్థితుల్లో స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నడుస్తుంది. ఆర్ఓ ప్లాంట్ ఉన్నా అది పనిచేయడం లేదు. వారం రోజులుగా డ్రింకింగ్ వాటర్ లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం లో ఆహారం తీసుకున్న తర్వాత త్రాగడానికి నీళ్లు లేవు, ప్లేట్లు కడుక్కోవడానికి వాడకం నీరు లేదు. కారణం పది రోజుల క్రితం మోటర్ కాలిపోయిందని, దానిని బాగు చేసిన మరల ఎక్కడో మోటారుకు వెళ్లే విద్యుత్ వైర్లు తెగిపోయాయని, స్థానికంగా రిపేరు చేసేందుకు ఎలక్ట్రిషియన్ దొరకలేదని కుంటి సాకులు చెప్తున్నారు. వాడకం నీరు లేకపోవడంతో బాత్రూంలన్నీ కంపు కొడుతున్నాయి. పిల్లలు తిన్న తర్వాత ప్లేట్లలో విడిచిపెట్టిన అన్నం చేతులు కడుక్కునే నాలా వద్ద అన్నం పడవేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తుంది. వాటిపై ఈగలు దోమలు ముసురుతున్నాయి. అవి ఆచటనే వండుతున్న వంటశాలలో పదార్థాలపై తిరిగి వాలుతున్నాయి. అసలే వర్షాకాలం. వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఎక్కువగా ఉంటుంది. కానీ విద్యావ్యవస్థలో విద్యార్థులకు ఏమైనా అనారోగ్యం దాపరిస్తే జవాబుదారీ ఎవరు. గతంలో స్థానిక రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ పొల్యూషన్ కారణంగా 103 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇది ఇలా ఉంచితే ప్రభుత్వం ప్రకటించిన మెనూ అస్తవ్యస్తంగా అమలవుతుంది. మంగళవారం విద్యార్థులకు పెట్టిన మెనూలో పులిహోర, దొండకాయ పచ్చడి, కోడిగుడ్డు ఉన్నాయి. సాధారణంగా పులిహోర వేడి చేస్తుందని గుప్పెడు కంటే ఎక్కువ ఎవరూ తినరు. అక్కడ అదే జరుగుతుంది. విద్యార్థులు అర్ధాకలితో, త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నారు. మిగతా రోజులు మెనూ కూడా పౌష్టికాహారం లెక్కల్లోకి రాదు. విద్యార్థుల్లో రాగి జావా త్రాగేవారు లేరు. చెక్కీలుగా మిల్లెట్స్ తో తయారు చేసినవి ఇవ్వాలి. కానీ బెల్లం వేరుశనగ అచ్చుఇస్తున్నారు. అన్ని పాఠశాలకు వలె విద్యా కమిటీ ఉంది. నెలవారి జరుగుతున్న విద్యా కమిటీ మీటింగ్లకు సభ్యులు ఎక్కువ శాతం హాజరు కావడం లేదు. స్కూల్ బాగోగుల కోసం విద్యా కమిటీ చేసింది ఏమీ కనబడటం లేదు. వారం రోజులుగా స్కూల్లో నీళ్లు లేకపోయినా, పౌష్టికాహారం మెనూ సరిగా లేదని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమైంది ఏంటంటే తమ పిల్లలకు మంచి విద్యాబోధన జరుగుతుందని ఆశించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన పిల్లలకు అమ్మఒడి ఆశ తప్ప భవిష్యత్తుకు భరోసా లేకుండా పోయిందని, మధ్యాహ్నం భోజన పథకంలో పౌష్టికత లేని ఆహారం, మంచినీటి కొరత ఉన్నాయని తమ పిల్లలు స్కూలు కు వెళ్ళమని పేచీ పెడుతున్నారని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ పాలకులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చి, విద్యార్థులకు సక్రమమైన రీతిలో విద్యాబోధన, పౌష్టికాహారం, స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

**(3వ పేజీ తరువాయి)** రాలేదని మండిపడ్డారు. మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసేవారని, జైలులో ఉన్న వారిని పరామర్శించడానికి జగన్ వెళుతూ కూటమి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు. సింగయ్య అనే వైసీపీ కార్యకర్త జగన్ కారుకిందపడి మరణిస్తే అతడిని పక్కకు తీసి మానవత్వం లేకుండా జగన్ వెళ్ళి పోయాడని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమర్ రాజా, కియా వంటి పెద్ద కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని మంత్రి సుభాష్ ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, రానున్న మూడేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కాకుండా కృషి చేసాం అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్,ఆర్అండ్ బి ద్వారా రోడ్లన్నీ బాగు చేసామన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్, డీఎస్సీ, త్వరలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైనా వారు ఇప్పటికీ ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. జగన్ హయాంలో రాష్ట్రం ఆర్థిక పతనానికి గురైంది అన్నారు. ఇలాంటి వైసీపీ మళ్ళీ వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందదని ప్రజలే చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, అక్కల రిశ్వంత్ రాయ్, గరికపాటి సూర్యనారాయణ, వీరభద్రరావు కూటమి పార్టీ నాయకులు, నియోజకవర్గ, మండల నాయకులు, 7,8,9 వార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# కోకోపై సమగ్ర శిక్షణ



**అంబాజీపేట, పెన్ పవర్ జులై 8 :** ఉద్యాన పరిశోధన స్థానం కోకో అభివృద్ధి బోర్డ్ ఆధ్వర్యంలో కోకో సాగుపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట పరిశోధనా స్థానం అధిపతి డా. ఎమ్. ముత్యాల నాయుడు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (హార్ట్ &హెడ్) అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమములో డా.ఎమ్.ముత్యాలనాయుడు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (హార్ట్& హెడ్) ఆంధ్రప్రదేశ్లో కోకోసాగు లాభ-నష్టాలనుపై అవగాహన కల్పించారు. డా.నామాలశ్రీనివాసరావు కోకోలో ఎలుకలు నివారణ చర్యలపై సమగ్రంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. డా.ఎమ్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (హార్టికల్చరల్) మరియు అధిపతి, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ పరిశోధన స్థానం కోకో ప్రొడక్షన్స్ కోకో ధర, ప్రొసెసింగ్ పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డా. బి. నీరజ, శాస్త్రవేత్త (ప్లాంట్ పెథాలజి), కోకో తెగుళ్ళు యాజమాన్య పద్ధతులు, ఎ.కిరీటి, శాస్త్రవేత్త (హార్టికల్చరల్) కోకోలో కొమ్మకత్తిరింపులు గురించి, వి.అనూష, శాస్త్రవేత్త (ఎంటమాలజి), కోకోలో పురుగుల యాజమాన్యం గురించి, డా. వి.గోవర్ధనరావు సీనియర్ శాస్త్రవేత్త (ప్లాంట్ పెథాలజి), కోకోలో సూక్ష్మ పోషకాల యాజమాన్యం వాటి పై తగు సూచన లు చేసారు. ఈ శిక్షణా కార్యక్రమములో కోకోల వచ్చే తెగుళ్ళు, పురుగులు మరియు పోషకాల యాజమాన్యం క్షేత్రస్థాయి ప్రదర్శనలో ఎ.వి. రమణ, డి.హెచ్. డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, వివిధ మండలాల ఉద్యాన అధికారులు అనూష, శైలజ, కోటేశ్వరరావు, దిలీప్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంటులు కోనసీమ జిల్లా కోకోపై సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ అధికారులతో

# సమీక్ష సమావేశం ఏర్పాటు

- రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష,దేవి
- ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు
- టిడిపి,జనసేన,బిజెపి,మండల నాయకులు





**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై 8 :** మండలంలోని ధర్మతాళ్లగూడెం, వి.ఆర్.పురం,రేఖపల్లి తదితర గ్రామాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష,దేవి పర్యాటించారు.అనంతరం రేఖపల్లి మండల ప్రజా పరిషత్,కార్యాలయం మీటింగ్,హాలో మంగళవారం రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష,దేవి ఆధ్వర్యం లో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో రాబోవు గోదావరి వరదలు సమస్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రాబోవు వరదల సమీక్ష సమా వేశంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, దేవి మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ అధికారు లందరూ అప్రమత్తంగా ఉండి నెలరోజులు సెలవులు పెట్ట కుండా విధులు నిర్వర్తించాలని,కోరారు.వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేయుచున్న అధికారులు గోదావరి వరదలు సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని, కోరారు. రేఖపల్లి,జీడిగుప్ప ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు వరదల సమయాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం వివిధ సమస్యల పై ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులను తీసుకున్నారు.రేఖపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ డోక్రా గ్రూపు సమస్య పై ఎమ్మెల్యే కు ఒక వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి, మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో ఘనంగా వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు



**పెన్ పవర్ తాడేపల్లిగూడెం, జులై 8 :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు తాడేపల్లిగూడెం పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించాయి. వైద్య సేవల విస్తరణ, రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ వంటి అనేక ప్రజాకల్యాణ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైఎస్సార్ సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. పోలీస్ ఐల్యాండ్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ వైఎస్సార్ ఆలోచనలు, ప్రజలకు చేసిన సేవలు నేటికీ ప్రతి పల్లెలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగు నింపాయి. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ సేవలను గుర్తుచేసుకుంటూ వక్తలు మాట్లాడుతూ, "వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య, విద్య, సాగు అవకాశాలు అపూర్వంగా నిలిచాయి. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి నాయకుడు ప్రజల కోసం పని చేయాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణతో పాటు పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# తంబాకు ఉత్పత్తులపై ప్రత్యేక తనిఖీ

- పిల్లల భవిష్యత్తు కోసం పోలీసుల చైతన్యం



**రాజవొమ్మంగి పెన్ పవర్ జూలై 8 :** తంబాకు పదార్థాల వినియోగం మీద నియంత్రణ విధించేందుకు రాజవొమ్మంగి పోలీస్‌శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాజవొమ్మంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సన్యాసి నాయుడు పర్యవేక్షణలో జడ్డంగి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్.ఐ. తన బృందంతో కలసి పాఠశాలల పరిసరాల్లోని కిరాణా దుకాణాలను పరిశీలించారు. తనిఖీల్లో గుట్కా, ఖైనీ, సిగరెట్‌ల విక్రయాలు గుర్తించిన చోట్ల షాప్ యజమానులను హెచ్చరించారు. పాఠశాలల సమీపాల్లో తంబాకు ఉత్పత్తులు విక్రయించడంపై నిషేధం ఉన్నదని, ఏవైనా ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తనిఖీల అనంతరం జడ్డంగి జెడ్పీ పాఠశాల మరియు బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తంబాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే ఆరోగ్యపరమైన నష్టాలు, మానసిక ప్రభావాలు, కుటుంబాలపై పడే ఆర్థిక భారం గురించి వివరించారు. తంబాకు వాడకాన్ని నిషేధించేందుకు అమలులో ఉన్న తంబాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మంచి స్పందనను కలిగించింది. మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని, చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజం శుభభవిష్యత్తు కోసం ఇలాంటి చర్యలు అవసరమని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.



# తోటపల్లిలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎటపాక, పెన్ పవర్, జూలై 08 :** ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జన్మదిన వేడుకలను ఎటపాక మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ముందుగా జడ్పిటిసి ఉపాసస్మిత వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు,పూలమాలలు వేసి, నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు, అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ చేసిన సంక్షేమ పతకాల గురించి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి సంక్షేమ జరిగిందన్నారు. అనంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 1978లో మొదటిసారిగా పులివెందుల నియోజకవర్గం నుంచి ఎన్నికై ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. కడప నియోజక వర్గంలో నుంచి నాలుగు సార్లు పోటీ చేసి పార్లమెంటులో అడుగు పెట్టారు. 2003లో 1463 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు రావడంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసు కోవడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి తనయుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డి ట్రాక్ రికార్డును ఎవరో బద్దలు చేయలేరని ఈ సందర్భంగా తెలియజేశారు. 2019 నుంచి రెండు సంవత్సరాల కరోనా కష్టకాలం అయి పోయినాక మిగతా మూడు సంవత్సరాలలో 15 వేల సచివాలయాలు, 11 వేల వార్డ్ క్లినిక్లు 11 రైతు భరోసా కేంద్రాలు, 45 వేల స్కూళ్ల ప్రభుత్వ ఆధునికీకరణ, 32 లక్షల ఇళ్లకు పట్టాలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు 16 లక్షల ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలు, విజయవాడ రిటర్నింగ్ వాల్, విజయవాడ ఫ్లైఓవర్, విజయవాడ బెంజ్ సర్కిల్, పది ఫిషింగ్ హార్బర్లు 14 సిపోర్టు 17 మెడికల్ కాలేజీలు ఈ బీసీ నేస్తం, 0 వడ్డీ, గోరుముద్ద విద్యా కానుక విద్యా దీవెన వసతి దీవెన వైఎస్ఆర్ వైఎస్ఆర్ చేయూత ఇవే కాకుండా ఇంకా ఎన్నో మేనీ ఫెస్టోలో లేనటువంటి పథకాలను కూడా ఇంప్లిమెంట్ చేసినటువంటి ఘనత మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూడా మళ్లీ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కోసం పనిచేసే జగనన్నను సీఎం చేయవలసిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా కార్యకర్తలకు అభిమానులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా తోటపల్లి గ్రామపంచాయతీలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సన్నీల ప్రసాదరావు కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి నాయకులందరూ పరామర్శించి ఆ కుటుంబానికి 25 రైస్ మరియు నిత్యవసర వస్తువులు 2000 రూపాయలు సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,సర్పంచ్ మోసం కన్నా,సర్పంచ్ తెల్లం నవీన్ కుమార్, గొల్ల నరేష్ ఉపసర్పంచ్, తోట శశి కుమార్, కోడూరి నవీన్ కుమార్, ఆకుల దయాకర్, కొప్పుల వెంకటేశ్వర రావు, భోగాల.వీరారెడ్డి అన్నెం జయ చంద్రారెడ్డి , అన్నెం ఏడుకొండలు రెడ్డి, తామరపల్లి ప్రదీప్, ములకలపల్లి విజయబాబు, ధారా. రమేష్, కురసం రాజశేఖర్,మోట వంశీ, పూజారి వెంకన్న, ఎర్రగొళ్ల నరసింహారావు, చల్లమని యనమల రమేష్,రాయన్నపేట ఎంపీటీసీ, ప్రభాకర్, ఘంటసాల రవి, ప్రభాకర్, అప్పల్ రెడ్డి, మారాసు నాగేశ్వరరావు,సుకు నాయక్ దుర్గ, కడియాల శేషగిరి రావు అల్లాడి ప్రభాకర్ పుచ్చలపాటి వెంకటేశ్వర్లు, చిలువేరు కోటేశ్వరరావు, మరియు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




గోకవరం, పెన్ పవర్, జులై 08 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంగళవారం కామరాజుపేట గ్రామంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించారు . మండలంలో నిర్దేశించిన మూడు వందల ఎకరాలకు గాను ఇప్పటివరకు 95 ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగిందని ఏపీవో అప్పలరాజు తెలిపారు. జీడిమామిడి 7.5 ఎకరాలలోనూ మామిడి 6.5, నిమ్మ 3.5 , ఆయిల్ పామ్ 77.5 ఎకరాల్లో నాటడం జరిగిందని ఏపీవో తెలిపారు . మొక్కలు నాటుకునేందుకు ఆసక్తి గల రైతులు ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తు ఫారములు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయములలో లేదా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కు అందజేయాలని ఏపీవో తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా వెంకట్రావు, కూటమి నాయకులు, టెక్నికల్ అసిస్టెంట్ శివ, ఇతర ఉపాధి హామీ పథక సిబ్బంది ఉన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం



**సీతానగరం, పెన్ పవర్, జూలై 8 :** స్వయం ఉపాధి కోసం శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని శక్తి టీం ఏఎస్ఐ టి. వీరాజు సూచించారు.సీతానగరం మండలంలోని మంగళవారం శక్తి యాప్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్ఞాన నిధి విజ్ఞానికేతన్ విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ భద్రత మా భాధ్యతమీ రక్షణే మా ధ్యేయం అంతేకాకుండా ఆపద సమయాలలో మహిళలకు అత్యంత అవసరమైన నెంబర్లు 112 అని అత్యవసర సమయాలలో ఈ నెంబరుకు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందవచ్చునని వారు సూచించారు. అంతేకాకుండా సైబర్ నేరానికి గురైనప్పుడు 19 30 నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా తగిన సలహాలు సూచనలతో నేరాలపై అవగాహన పొంది వీటిపై కేసు నమోదు చేయవచ్చునని ఉంటుందని వారు సూచించారు. సెల్ఫోన్ అపహరణకు గురి అయినట్లయితే వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇచ్చి తద్వారా సెల్ఫోన్లు తిరిగి పొందవచ్చునని సూచించారు మరి ముఖ్యంగా విద్యార్థులు ఆపద సమయాలలో శక్తి యాప్‌ను వినియోగిస్తున్న సమయంలో శక్తి ఆప్లో ఎస్ఓఎస్ కాల్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేయడం ద్వారా బాధితుల లైవ్ లకేషన్ పోలీసులకు చేరవేయబడుతుంది. క్షణాల్లో పోలీసులు అక్కడికి చేరుకుని సహాయ సహకారాలు అందిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా బి. విశ్వనాథ్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ భారతి, పలువురు శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్తేశ్వరంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు





**అమలాపురం పెన్ పవర్ జూలై 8 :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్ లో ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి,కేక్ కట్టి చేసిన అనంతరం విలస లెప్రసి హాస్పిటల్‌లో రోగులకు భోజనం పండ్లు,బ్రెడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీ,జెడ్పీటీసీలు,సర్పంచ్లు,ఎంపీటీసీలు, రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా పేటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 8 :** ఈ నెల 10వ తేదిన నిర్వహించనున్న మెగా పేటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ పిలుపునిచ్చారు. అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో మెగా పేటీఎం నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, పాఠశాల హెచ్ఎం కడలి సాయిరామ్‌కు తగు సూచనలు చేశారు. మెగా పేటీఎంకు తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, దాతలను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటేందుకు ఆసక్తి కనబర్చిన వారందరికీ మొక్కలను ఉచితంగా అందజేయాలని సూచించారు. ఆహ్వాన పత్రాలను విద్యార్థులు తయారు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, విద్యార్థులకు రుచిగా ఆహార పదార్థాలను వండించి వడ్డించాలని, అలాగే పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. మెగా పేటీఎం నిర్వహణకు తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సమగ్ర శిక్షా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ డి.రమేష్‌బాబు, ఏపీవో డాక్టర్ ఎంఏకే భీమారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు

ముఖ్య అతిథులుగా జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్ తోట నరసింహం, తోట శ్రీరాంజీలు





**గోకవరం, పెన్ పవర్,జూలై 08 :** స్థానిక పాత బస్టాండ్ వద్ద గల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహం వద్ద జయంతి వేడుకలను మంగళవారం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ తోట నరసింహం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ లు హాజరయ్యారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే నేను కూడా కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని ఆ సందర్భంలోనే ముసురుమిల్లి ప్రాజెక్టు పురుడుపోసుకుందని, మెట్ట ప్రాంతం సస్యశ్యామలం చేసే ఉద్దేశంతో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం రూపు దాల్చుకుందని అలాగే రైతు బాంధవుడుగా కొనియాడబడిన రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులకు మేలు జరిగిందని,ప్రతి ఎకరాకు నీరు అందేలా బృహత్తర ప్రణాళికలు రూపొందించబడి వ్యవసాయం పండుగలా మారిందని అన్నారు . అలాగే 108, 104 సేవలు ప్రారంభించి పేద ప్రజలకు వైద్య పరంగా ఎనలేని సేవలు అందించారని ఆరోగ్యశ్రీ పథకం తీసుకొచ్చి పేద ప్రజలకు పెద్దల వైద్యం అందేలా చేశారని,విద్యను ప్రోత్సహిస్తూ ఫీజు రీయింబర్స్మెంట్ అనే పథకాన్ని తీసుకొచ్చారని, అలాగే పింఛన్ పెంపు కానీ మరికొన్ని ప్రజారంజక పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక చరిత్ర సృష్టించి రాష్ట్ర ప్రజల గుండెల్లో దేవుడయ్యాడు అని కొనియాడారు. ఆ రాజన్న పరిపాలన కొనసాగిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరొక ముందు అడుగు వేసి చరిత్ర ను తిరగరాసారని కులం చూడకుండా మతం చూడకుండా పార్టీ చూడకుండా రాష్ట్ర ప్రజలకు మేలు చేశారని రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మన వైసీపీ శ్రేణులంతా కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సీహెచ్ సీ ని సందర్శించి రోగులకు రొట్టెలు, పండ్లు పంచారు. కార్యక్రమంలో గోకవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్టేరులో కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆత్మీయ సమావేశం




**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 08 :** మండలం మార్టేరు గ్రామంలో కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఒక ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ట్రస్ట్ చీఫ్ పాట్రన్ ఖండవల్లి కిషోర్ అమెరికా నుండి స్వదేశానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్, అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు మరియు నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక ప్రజోపయోగ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడల ప్రోత్సాహం, యువతకు మార్గనిర్దేశం, మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ, యోగా తరగతులు తదితర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని వివరించారు. అలాగే ఖండవల్లి కిషోర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, మరిన్ని ప్రజలకు లాభం కలిగేలా ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలియజేశారు. ఆయన సేవా ప్రగతిలో భాగంగా, సమావేశంలో వికలాంగుల కోసం రెండు వీల్‌చైర్లు అందజేశారు. పలువురు మాట్లాడుతూ, కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, గ్రామ అభివృద్ధికి ఈ ట్రస్ట్ ఒక వెలుగు పదంగా మారిందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశం లో వివిధ సేవా సంస్థలు, మహిళా సంఘాలు, క్రీడా సంఘాలు, వై.బి.ఎ, పిపిఆర్ సభ్యులు, సీనియర్ సిటిజన్లు, కుట్టుమిషన్ నేర్చుకున్న ఈ కార్యక్రమం లో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**చింతూరు, పెన్ పవర్, జూలై 8 :** మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి వేడుకలు చింతూరు మండల కేంద్రంలోని ఆయన విగ్రహం సమీపంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి ఆశయాల్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన కలలు నిజం కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి తేవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజలకు అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు వాటిని మరిచిందని మండిపడ్డారు. బీసీలకు 50 ఏళ్ల వయస్సులో పెన్షన్, మహిళలకు నెలకు రూ.1500 చొప్పున ఇవ్వడం, నిరుద్యోగులకు భృతి రూపంలో నెలకు రూ.3000 చెల్లించడం, రైతులకు సీజన్ ప్రారంభంలో రూ.20,000 మద్దతు, ఉచిత బస్సు ప్రయాణ వాగ్దానాలు ఇలా ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని కూడా సరిగా అమలు చేయకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న ఈ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలను మోసం చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై. రామలింగారెడ్డి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, ఎంపీటీసీ సున్నం నాగరాజు, కోఆప్షన్ మెంబర్ ఎండీ. జి క్రియా, సర్పంచ్‌లు కారం కన్నారావు, అగరం సుబ్బలక్ష్మి, కాకా అరుణ కుమారి, కుంజ తిరుపతిరావు, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే కాజా, మడివి రాజు, మానే, సత్యనారాయణ, కత్తిక నంద కిశోర్, పరాంకుశం మురళి, పాండ్రు మహేష్, కారం సాయిబాబా, మినప వెంకట్రావు, తుర్రం వెంకటేశ్వర్లు, ధర్మల విప్లవ్ కుమార్, జటాయి నానాజీ, కమ్మాల జయరాజు, కాక సీతారామయ్య, పొడియం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా అమ్మకాలపై ఉక్కుపాదం

### ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్సై డి.రామ్ కూమార్




**సీతానగరం, పెన్ పవర్, జూలై 8 :** గంజాయి డ్రగ్స్ నిషేధిత గుట్కాలను నియంత్రించడానికి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు సీతానగరం మండలంలోని ఎస్సై డి. రామ్ కుమార్ పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాలు స్కూళ్లు కాలేజీ సమీపంలో ఉన్న షాపులను తనిఖీ నిర్వహించి మత్తు పదార్థాలను సరఫరా ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపామని అన్నారు, అలాగే వాటిని యువతకు దూరం చేయాలనే లక్ష్యంతోనే ఈ తనిఖీ చేపట్టామని తెలియజేశారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, గంజాయి డ్రగ్స్ ఓపెన్ డ్రింకింగ్ గుట్కా మొదలగు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పాన్ షాపులను కిరాణా దుకాణాలను గంజాయిని రెగ్యులర్ గా వినియోగించే ప్రదేశాలను ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామన్నారు, ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి అనునిత్యం కృషి చేసిన మహానేత దివంగత వై.ఎస్.ఆర్.

- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగడ నరసింహారావు
- నేటి రాజకీయ యువతరానికి వైయస్సార్ జీవిత చరిత్ర ఆదర్శవంతం - వై.కాపా రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి శివబాబు





**ఎటపాక ,పెన్ పవర్,జూలై 08 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం,రాజుపేట గ్రామంలో డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మంత్రి ప్రగడ. నరసింహారావు విచ్చేసి దివంగత వైయస్సార్ విగ్రహముకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి ప్రగఢ నరసింహారావు మాట్లాడుతూ ... ప్రజా సంక్షేమానికి అనునిత్యం కృషి చేసిన నేత వైయస్సార్ అని ఆర్థిక అసమానతలు తొలగించి పేదవారి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో మరుపురాని నేతగా నిలిచిపోయారని అన్నారు అదేవిధంగా నేటి రాజకీయ యువతరానికి వైయస్సార్ జీవిత చరిత్ర ఆదర్శ నియమని శివ బాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శీలం లక్ష్మి, గ్రామ కమిటీ సభ్యులు మాచర్ల బాబురావు, పెద్దలు సజ్జా సింహాచలం, మండల ఎస్టీ సెల్ నాయకులు ముర్రం ముత్తయ్య పెనుబల్లి మంజు, యువజన విభాగం సభ్యులు బట్ట రవికుమార్, గోలి సురేష్, పల్లంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## నాకు మద్దతిస్తే బెదిరిస్తారా?

### ప్రజాస్వామ్యంలో ఇది సమంజసమా?

### గిరిబాబుపై క్రాంతి ఫైర్





**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 8 :** జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి సోమవారం రాచపల్లి గ్రామంలో ఆంధ్రా అరుణాచలంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే. బార్లపూడి క్రాంతి కి మద్దతుగా ఆమె వెంట వచ్చిన జనసేన నాయకులను స్థానిక వైసిపి ఇన్ ఛార్జ్, ఆమె సోదరుడు ముద్రగడ గిరిబాబు మరియు ఆయన అనుచరుడు చల్లా సత్యనారాయణ ఫోన్ చేసి బెదిరించారని ఆమె ఆరోపిస్తున్నారు. పెద శంకర్లపూడి గ్రామంలో స్థానిక సర్పంచ్ సూర్నిడి నాగరత్నం ఇంటి వద్ద ఆమె మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

బార్లపూడి క్రాంతి ఒక సాధారణ కార్యకర్త కాదు. ఆమె నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన కార్యకలాపాలు ముందుకు సాగుతున్నాయి. అలాంటి సమయంలో, వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరి, అతని అనుచరుడు చల్లా సత్యనారాయణ–ఒక మహిళా నాయకురాలి పర్యటనను అడ్డుకునేందుకు బెదిరింపులకు దిగడం, అది కూడా నేరుగా ఫోన్ కాల్ ద్వారా చేయడం గమనార్హమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు క్రాంతి తెలిపారు. "నువ్వు కిర్లంపూడి వస్తావా? మమ్మల్ని ఇంటికి రమ్మంటావా?" అనే విధంగా ఫోన్‌లో బెదిరించడం, దానిపై బహిరంగంగా బార్లపూడి క్రాంతి స్పందించడమూ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. బార్లపూడి క్రాంతి మాట్లాడుతూ "మీరు ఉదయం 10 గంటలకు పెద శంకర్లపూడి వస్తారని చెప్పారంట, మీ కన్న గంట ముందే వచ్చాను. ఎదురుచూస్తున్నాను" అని చెప్పడం, ఆమె ధైర్యానికి నిదర్శనం. ఆమె మాటల్లో జవాబు లేదు, ప్రశ్నలున్నాయి–"ప్రత్తిపాడు నియోజకవర్గానికి నేను ఓ ఆడపడుచుని, నన్ను రావొద్దు అనడానికి మీరు ఎవరు?" అని ప్రశ్నించారు.

## పండ్ల తోటల పెంపకానికి మొక్కలు నాటిన ఎన్డీఏ కూటమి నాయకులు



**రావులపాలెం పెన్ పవర్ జూలై 8 :** రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న ఉద్యానవనం కార్యక్రమంలో భాగంగా రావులపాలెం మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో మంగళవారం ఉదయం పండ్ల తోటల పెంపకానికి నాంది పలికారు. ఉపాధి హామీ మండల ఏపీఓ గవర కవిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలు–బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంగ్రోతు వీరగోవిందరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మిరియాల రాము, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు యర్రంశెట్టి రాంమోహన్ రావు (రాము)–తమ చేతుల మీదుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

**16 రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు అందుబాటులోకి :** ఈ సందర్భంగా ఏపీఓ గవర కవిత మాట్లాడుతూ, "మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ ద్వారా ఉద్యానవనం కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇది ప్రభుత్వ ఆర్థిక సహాయంతో రైతులకు ఉచితంగా పండ్ల తోటల ఏర్పాటుకు సహకరిస్తుంది," అని తెలిపారు. ప్రభుత్వం మామిడి, బత్తాయి, నాటు జామ, తైవాన్ జామ, నిమ్మ, సపోటా, సీతాఫలం, దానిమ్మ, అరటి, నేరుడు, కోకో, కొబ్బరి, జీడిమామిడి, చింత, డ్రాగన్ ఫ్రూట్, మునగ, గులాబీ, మల్లి, ఆపిల్ బేర్ వంటి 16 రకాల మొక్కలను ఉచితంగా అందజేస్తుందని వివరించారు.




**రైతులకు విజ్ఞప్తి :** ఐదు ఎకరాలు లోపు భూమి కలిగిన రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం జిరాక్స్‌లతో స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో వివరాలు అందించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నారని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు మద్దతు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు ఏనుగుపల్లి కృష్ణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ గెడ్డం వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్ , జులై 8 :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి వేడుకలు స్థానిక బస్టాండ్ వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి వినోద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ వంటి అనేక ప్రజా పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారని అన్నారు. అంతకముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, ములపర్తి మోహనరావు, బొంతు శివప్రసాద్, ఎం. పవన్, రాయుడు నాని తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి : సిపిఎం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూలై 8 :** బుధవారం 9వ తేదీ జరిగే అఖిలభారత సమ్మె జయప్రదం చేయాలని సిపిఎం, జీలుగుమిల్లి శాఖ ప్రజలకు పిలుపునిచ్చింది. శాఖ కార్యదర్శి ఎన్‌వి అప్పారావు మంగళ వారం ప్రకటన విడుదల చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ కార్మికులు జర్నలిస్టులు రైతాంగ చట్టాలను లేబర్ కోడులుగా మార్చేసి హక్కులను కాల రాస్తుందని ఆయన అన్నారు. కార్మిక చట్టాలు కాపాడుకునేందుకు జర్నలిస్ట హక్కులు నిలబెట్టుకునేందుకు, రైతాంగ హక్కులు నిలబెట్టుకునేందుకు, అన్ని రంగాల ప్రజలు సమ్మెలో పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు .బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ఉద్యోగ కార్మిక రైతు అసంఘటిత కార్మిక జర్నలిస్టు హక్కులు జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగ చేస్తుందన్నారు. ఫలితంగానే నేడు ఆకలి భారత్ కేంద్ర ఘనాంకాలు చెబుతున్నాయన్నారు. ఆకలి భారతిగా తొలగి పోవాలంటే కార్మిక చట్టాలను రక్షించుకోవాలని జర్నలిస్టు హక్కులు నిలబెట్టుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో శాఖ సభ్యులు చిట్టి బొమ్మ కొండలరావు, వాస బత్తుల రమణమూర్తి, వారా వెంకటేశ్వరావు, నేలటూరి నిర్మల తదితరులు ఉన్నారు.

## పెద్దేవంలో వైఎస్సార్ జయంతి వేడుకలు




**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 8 :** మండలంలోని పెద్దేవం గ్రామంలో దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ తలారి వెంకట్రావు పాల్గొని రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. జోహార్ వైఎస్సార్ అని నినాదాలు చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 50 మంది పేదలకు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, వైఎస్సార్సీపీ తాళ్ళపూడి మండల కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు కవల నాగేశ్వరరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బట్టు సుబ్బారావు, నాయకులు కోడి గంగారావు, చామకూరి సత్యనారాయణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, నరాలశెట్టి వీర వెంకటరావు, యండపల్లి కృష్ణార్జునులు, నామన వెంకటేశ్వరావు, తిగిరిపల్లి సుబ్బారావు, గణశాల మణిబాబు, కొలిశెట్టి దొరాజీ, వార్డు మెంబర్లు పట్టపు స్వర్ణ కుమారి, కొయ్య మంగ, గెడ్డం వెంకటేష్, భారీ ఎత్తున యువత, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖరెడ్డి 76వ జయంతి వేడుకలు

### - వై.సి.పి మండల కమిటీ నాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై 8 :** మండలంలోని రేఖపల్లి వై.యస్.ఆర్.విగ్రహం వద్ద మంగళవారం ఆర్.టి.ఐ.విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ వై.సి.పి మండల కమిటీ నాయకులు ఆధ్వర్యంలో కీ:శే:మాజీ ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్,రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రేఖపల్లి ఎం.పి.టి.సి.బంధం విజయలక్ష్మి,రాజుపేట సర్పంచ్, వడ్డాణపు శారదా, వడ్డిగూడెం పంచాయితీ సర్పంచ్ సోడి నర్సమ్మ,ద్వారా కేక్ కటింగ్ చేసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వై.సి.పి.జిల్లా అధికార ప్రతినిధి, చిక్కాల బాలకృష్ణ (బాలు)సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ కీ:శే:వై.యస్.రాజశేఖర్,రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని,ఆరోగ్యశ్రీ,ఫీజు రియాంబర్ మెంట్,పోడు భూములకు పట్టాలు ఇందిరమ్మ గృహాలు ఇచ్చి ప్రజల మన్ననలు పొంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని, కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్,రెడ్డి సొంతంగా పార్టీ పెట్టి తక్కువ కాలంలోనే అధికారం లోకి వచ్చి తండ్రిని మించిన మంచి పరిపాలన రాష్ట్ర ప్రజలకు అందించారని,ప్రస్తుతం వై.సి.పి పార్టీ అధికారంలో లేక పోయిన ప్రజల తరుపున మన పార్టీ పని చేస్తుందని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది. గోరంతా అయితే వాళ్ళ నాయకులు చెప్పేది. కొండంత అని విమర్శించారు.ఎన్నికల ముందు ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలి వేశారని, రాష్ట్రంలో ఉన్న ప్రజలు అన్ని గమనిస్తున్నారని,రానున్న రోజులలో మళ్ళీ వై.యస్.ఆర్. సి.పి.పార్టీ అధికారం లోకి రావడం గ్యారంటీ అంటూ వారు అన్నారు.అనంతరం వై.సి.పి.మండల నాయకులు రేఖపల్లి ప్రభుత్వ వైద్య శాలకు వెళ్లి అక్కడ ఉన్న రోగులకు రొట్టెలు,అరటిపండ్లు, అందజేశారు.ఈ కార్యక్రమంలో చిన్న మట్టపల్లి పంచాయితీ సర్పంచ్ పిట్టా రామారావు,మండల కమిటి నాయకులు ముత్యాల గౌతమ్, వడ్డాణపు చిన్న రాజారావు,కోటం జయరాజు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము,రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు,రెడ్డిమల్ల శ్రీనివాస్, మామిడి బాలాజీ,చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు, మోడెం నరేష్,వార్డు మెంబర్లు గూటాల నవీన్,గూటాల ఫణి, కొల్లు బోయన, కన్నం రాజులు,బేతి తిరుపతయ్య,ఎస్.సి యూత్, సభ్యులు, వి.ఆర్.పురం మండలంలోని గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రంపచోడవరం జూనియర్ కాలేజీలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్...

## తనిఖీలు నిర్వహించిన ఎస్సై వెంకట్రావు



**దేవీపట్నం/రంపచోడవరం,పెన్ పవర్,జూలై8 :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం కింద రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్రావు కళాశాలని సందర్శించి విద్యార్థులకు మత్తు పదార్థాల ప్రభావం గురించి వివరించారు.పొగాకు ఉత్పత్తులు విద్యాసంస్థల పరిసరాల్లో అమ్మకూడదని స్పష్టం చేస్తూ,కళాశాల చుట్టుపక్కల ఉన్న షాపులను తనిఖీ చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులను హెచ్చరించారు.యువత భవిష్యత్తు కోసం మత్తు పదార్థాల వినియోగం నుంచి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని ఎస్సై వెంకట్రావు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులపై దాడి వ్యక్తి అరెస్టు.. మద్యం సీసాలతో పట్టుబడ్డ వ్యక్తి..



**టి.నరసాపురం, పెన్ పవర్, జూలై 8 :** జిల్లా ప్రోహిబిషన్&ఎక్సైజ్ ,అధికారుల ఆదేశాలతో మండలంలో మంగళవారం జరిగిన ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నర్సాపురం మండలం కృష్ణాపురంలో ధరావతు రమేశ్ వద్ద నుండి నాటు సారాయి తయారీకి అవసరమయిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను గుర్తించి దానిని ధ్వంసం చేసి, ఆ వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనదన్నారు. అదే విధంగా ఇంటివద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మండపాటి రాజారావు అను వ్యక్తి వద్దనుండి 10 మద్యం సీసాలతో అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేయడమైనదని తెలిపారు.ఈ దాడులలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ జె.జగ్గారావు, ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు ఇన్స్పెక్టర్ బోగేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ ఏలూరు ఎస్ఐ మొహమ్మద్ ఆరిఫ్ ,సిబ్బందిపాల్గొన్నారన్నారు.

## కాలుష్య రహిత సమాజానికి మొక్కలు ఎంతగానో దోహదం



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 8 :** కాలుష్య రహిత సమాజానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయని కిర్లంపూడి మండలం ఎంపీపీ తోట రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాది హామీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోట రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజానికి తమ వంతు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోట గాంధీ, ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు మండల తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు టిడిపి నాయకులు కుర్ల చినబాబు తూముకుమార్, కాళ్ళ వెంకటేష్, భూపాలపట్నం ప్రసాద్,గుడాల రాంబాబు చదరం శ్రీను, యడ్ల కృష్ణ,ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ,పాఠశాల హెచ్ఎం రమణకుమారి,ఎంపడిఓ కార్యాలయం సిబ్బంది ఆచారి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండవపల్లిలో ఇంటింటికి తెలుగుదేశం



అమలాపురం పెన్ పవర్ జూలై 8 :సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం, తాండవపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, గ్రామ కమిటీ నంద్యాల దొరబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు , పెచ్చెట్టి విజయలక్ష్మి, పార్లమెంటు అధికార ప్రతినిధి కైరాం రాము, పరమట శరత్ బాబు, నడింపల్లి ఉదయబాబు,మాడా మాధవి, గుత్తుల సాయిబాబు, కైరాం సత్తిబాబు, రంకిరెడ్డి శ్రీను, పొలమూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి నల్లపరెడ్డి ఇంటిపై

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**గోకవరం, పెన్ పవర్, జులై 08 :** మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పట్ల అమానుష దాడి ఖండిస్తున్నట్లు వైసీపీ ఎస్సీ సెల్ జోనల్ ఇంఛార్జి, నియోజక వర్గం లీగల్ ఎడ్వైజర్ గుల్లా ఏడుకొండలు తెలిపారు .నల్లపురెడ్డి తాత తండ్రుల కాలం నుండి ఆ ప్రాంతంలో మంచికి మారుపేరుగా అందరి హృదయాల్లో పటిష్టమైన స్థానాన్ని సంపాదించు కొని ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతూ రాష్ట్రంలో మంత్రి పదవులు కూడా చేపట్టి మంచికి మారుపేరుగా నిలిచారని గుల్లా ఏడుకొండలు అన్నారు.తెలుగుదేశం పార్టీ రాక్షస మూకలు నల్లపురెడ్డి ఇంటి మీద చేసిన దాడిని చూస్తే రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామ్యం సిగ్గు పడే పరిస్థితి కనిపిస్తున్నదని ,ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన లేదని, రాజ్యాంగ విలువలను పూర్తిగా విస్మరిస్తూ రాజకీయ ప్రాధాన్యతల కోసం ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులను చేస్తూ, రాజకీయ కక్షలను అధికారంతో అమలు చేస్తూ, దొరికిన వారిని వేధించడం,చంపడం,ఇవన్నీ చూస్తూ ఉంటే రాష్ట్రంలో ఉన్న ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నట్టుగా తెలుస్తుందని గుల్లా ఏడుకొండలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి రాజకీయ కక్షలను ప్రేరేపిస్తూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పైన ,కుటుంబంపైనా చేసిన విధ్వంసకాండ చాలా అమానుషమని ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో ఉన్న ధన,మాన ప్రాణాలు ఏ ఒక్కరు కాపాడుకోలేరని అధికారంలో ఉన్న ఈ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షలు అమలు చేస్తూ సామాన్యులను కూడా హింసలకు గురి చేస్తూ, రెడ్ బుక్ పాలన అమలు చేస్తూ, రాజ్యాంగాన్ని విస్మరిస్తూ కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడం లో విఫలమై,పౌరహక్కులను కాపాడలేని స్థితిలో ప్రభుత్వ ఉన్నప్పుడు,శాంతిభద్రత లు విఫలైనప్పుడు గవర్నర్ జోక్యం అవసరం.అటువంటి సమయంలో ఆర్టికల్ 356 అత్యవసరమని, ఆ పరిస్తితి మన రాష్ట్రంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని వెంటనే రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకుని రాష్ట్రపతిపాలనకు సిపార్స్ చేయాలని గుల్లా ఏడుకొండలు అన్నారు.

## మా రహదారిని అభివృద్ధి చేయండి



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 8 :** గతకొన్నేళ్ళుగా రహదారి అభివృద్ధికి నోచుకోలేదని గత పాలకులు పట్టించుకోలేదని మీరైనా మా రహదారి అభివృద్ధి చేయాలని మాచవరం పంచాయతీ లో కోశివారి అగ్రహారం ప్రజలు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను కోరారు. పోతాయిలంకలో ఓ కార్యక్రమం లో పాల్గొనేందుకు వెళుతున్న ఎమ్మెల్యే ను స్థానిక ప్రజలు ఆపారు. కోశి వారి అగ్రహారం నుండి అంబాజీపేట ప్రధాన రహదారి వరకు ఉన్న రోడ్డు అధ్వాన్నంగా తయారైందని దీనిని వెంటనే పునర్నిర్మించాలని కోశివారి అగ్రహారం, నందెపువారి పాలెం, పెచ్చెట్టివారిపాలెం, చప్పిడి వారి పాలెం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై హైకోర్టులో రిట్ పిటిషన్ ఉందని, దీన్ని వెంటనే తొలగిస్తే పనులకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి రహదారి సమస్య పరిష్కరిస్తారని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 8 :** పట్టణంలో నర్సీపట్నం రోడ్డులో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైసీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. ఏపీ ముఖ్యమంత్రి,డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయతి సందర్భంగా ఏలేశ్వరం పట్టణంలో బదిరెడ్డి గోవింద్ ఇంటి సమీపంలో ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పట్టణ వైసిపి అధ్యక్షులు శిడగం వేంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, గోవింద్ లు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఆరోగ్య శ్రీ,రైతు రుణమాఫీ, 108, ఫీజు రీయింబర్స్మెంట్,రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.భౌతికంగా ఆయన లేకపోయినా పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ తనయుడు,మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి పరిపాలించారు అన్నారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు దలే కిషోర్,బదిరెడ్డి వెంకటరమణమ్మ, వాగు బలరాం,జువ్విన వీర్రాజు, సఖిరెడ్డి బుజ్జి,గొంతిరెడ్డి సతీష్, ఈపి రాము,దత్తి రాజా,శేఖర్ పలువురు మహిళలు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకతాయిల కట్టడికి పోలీసులు స్పెషల్ డ్రైవ్



**గోకవరం,పెన్పవర్, జులై 08 :** ఆకతాయిల కట్టడికి ,ఈవ్ టీజింగ్ నియంత్రణకు మంగళవారం స్థానిక ఎస్సై వివిఎస్వి పవన్ కుమార్ తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.జూనియర్ కళాశాల వద్ద ఆకతాయిలు,ఈవ్ టీజింగ్ యువతకు కౌన్సెలింగ్ ఇచ్చారు .రాష్ డ్రైవింగ్ కు అపరాధ రుసుం విధించారు. స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్, ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 8 :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్యాలయం వద్ద పనిముట్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సభ నుద్దేశించి మునిసిపల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరావు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల కు గత ప్రభుత్వం కాలంలో సమ్మె సందర్బంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అబ్కాస్ విధానాన్ని రద్దు చేస్తే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. కార్మికుల 8గంటల పని విధానాన్ని రద్దు చేసి 10గంటలకు పెంచడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ కార్మికుల కు వారి నైపుణ్యం తగ్గట్టుగా జీతాలు పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలు 4కోడ్లు గా మార్చడాన్ని వ్యతిరేకించారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 9 జరగనున్న సర్వత్రిక సమ్మె లో మునిసిపల్ కార్మికులు పాల్గొ నున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ఓవర్ బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం కు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధనాల వెంకట్రావు, శ్రీనివాస్, కొదమచిలీ బాబు, తాడికొండ జయరాం కృష్ణ, ధనరాజు, కోరి విజయ్, తాడికొండ శ్రీను, కె దయామని, అల్లం పూర్ణిమ, భాను, తదితరులు నాయకత్వం వహించారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 8 :** ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం తో సత్వరమే పరిష్కరించాలని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తమ పరిధిలో ఎదురవుతున్న సమస్యలను నిష్పక్షపాతంగా వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులదే అని పేర్కొన్నారు. పథకాల విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక వివరాలు, అవసరమైన సమాచారం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు రెవెన్యూ సమస్యలు, రహదారి అభివృద్ధి, విద్యుత్ సమస్యలు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకువచ్చారు వెంటనే పరిష్కారంకు కృషిచేస్తానని అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం పనులను వేగవంతం చేఅతాలని ప్రజల ఇంటింటికి తాగునీరు అందాలని అన్నారు. తొండవరం, కె. పెదపూడి గంగలకుర్రు అగ్రహారం లో వాటర్ ట్యాంక్ లకు మెట్లు లేవని ట్యాంక్లు శుభ్రం చేయటకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని ఎం.పి.టి.సి. వాకపల్లి దొరబాబు వివరించారు తక్షణమే నిర్మాణ పనులుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎం.పి.టి.సి. ప్రశాంత్ మాట్లాడుతూ స్థానిక బస్టాండు ఎదురుగా మద్యం షాపు వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎం.పి.టి.సి ఏడుకొండలు గంగలకుర్రు మెట్లకాలనీలో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో రహదారులు నిర్మాణం, విద్యుత్ లోఓల్టేజి సమస్యలు ఎమ్మెల్యే స్వయంగా వెంటనే పరిష్కరించినందుకు సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శరవేగంగా వకులమాత అన్నదాన భవన నిర్మాణ పనులు

## వాడపల్లి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా అభివృద్ధి పనులు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 9 :** ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిశిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. స్వామివారు అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైన ఈ క్షేత్రాన్ని దర్శించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండీ రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతోంది. భక్తుల ఈ పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ వకులమాత అన్నదాన భవనం నిర్మాణాన్ని ఆలయ అధికారులు చేపట్టారు. ప్రస్తుతం ఈ భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అన్నదానం కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న ఈ భవనం పూర్తయ్యిన తర్వాత భక్తులకు ఉచితంగా ప్రసాదం పంపిణీ చేయడం మరింత సులభం కానుంది. భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులకు దీనివల్ల ఉపశమనంగా ఉండనుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. భక్తుల కల్యాణం దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో నీటి సదుపాయం, విరామగృహాలు, పార్కింగ్ వసతి, శుభ్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించబడుతోంది.

వకులమాత భవనం పూర్తి అయిన తర్వాత ఆలయంలో జరిగే అన్నదానం మరింత విస్తృతంగా, సుసంపన్నంగా సాగనుందని విశ్వాసం వ్యక్తమవుతోంది. ఆలయ అభివృద్ధి పనులు భక్తుల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**అమలాపురం పెన్ పవర్ జూలై 8 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని బూతు నెంబర్ 13 లో వార్డ్ కన్వీనర్ , గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కాశి రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఈరోజు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పెట్ల అశోక్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసే మంచి పనులు ప్రజలకు వివరిస్తూ మొబైల్ యాప్ ద్వారా వారి సమస్యలను యాప్ లో పొందుపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగొలనులో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృంద పరిశీలన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 8 :** తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక బృందం గ్రామంలో పారిశుద్ధ్యం, ఇంటింటి పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలలు, ఆలయాలు, చర్చిల్లో పరిశుభ్రత పై పరిశీలించారు. ఈ సందర్భంగా సత్య సర్వేక్షన్ కేంద్ర బృంద జిల్లా కోఆర్డినేటర్ మధుమతి ఇంటింటికి తిరిగి వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ వసతులు, పారిశుద్ధ్య తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్సల్టెంట్ ఎం సంతోష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఎం వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, కార్యదర్శి తల్లాప్రగడ రవిచంద్ర, ఎమ్మార్పీ ఎం రవి కిరణ్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు పండ్లు పంపిణీ





**అమలాపురం పెన్ పవర్ జూలై 8 :** ఏరియా హాస్పిటల్ లో డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హాస్పిటల్లో రోగులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేసిన అమలాపురం నియోజకవర్గ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రక్తదానం చేసిన డా. పినిపే శ్రీకాంత్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, దొమ్మేటి రాము, రూరల్ మండలం యువజన విభగా అధ్యక్షులు కేతా భానుతేజ, గుమ్మల సురేష్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు వైద్యులు ఈదల శ్రీనివాస్ మృతి



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 08 :** వెటర్నరీ ఏపి నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, ఆలమూరు మండలం పినపల్ల గ్రామీణ పశు వైద్యాధికారి ఈదల శ్రీనివాస్(61) మంగళవారం మృతి చెందారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ మండల పరిధిలో జొన్నాడ, గమ్మిలేరు, మూలస్థాన అగ్రహారం, పినపల్ల, మడికి, చింతలూరు గ్రామాల్లో సుదీర్ఘ కాలం పాటు పనిచేసే రైతుల నుంచి విశేష గుర్తింపు పొందారు. ఆయన పశువులకు చికిత్స అందిం చడంలో అందరి మన్ననలను అందుకున్నారు. అంతేకాదు ఆయన పని చేసే చోట సంబం ధిత గ్రామీణ పశు వైద్యశాలలను దాతల సహకారంతో అభివృద్ధిపరిచి తనదైన ముద్ర వేసుకున్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహణకు ముందుండే వారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి పట్ల కొత్తపేట,మండపేట ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు తదితర నేతలు, ఆలమూరు, మండపేట పశు సంవర్ధక శాఖ ఎడిలు డాక్టర్ అనిత,డాక్టర్ రామకృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 8 :** స్థానిక పాత బస్టాండ్ వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైసీపీ శ్రేణులు మంగళవారం నిర్వహించారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత ఏపీ మాజీ ముఖ్యమంత్రి,వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమోఘమని, ఆరోగ్యశ్రీ, 104,108, రైతు రుణమాఫీ ఇలా పథకాలను ప్రవేశపెట్టి పేదవాడి గుండెచప్పుడుగా మారిన వ్యక్తి ఒక వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇనగిరి ప్రసాద్,యువ నాయకుడు అలమండ నాగేంద్ర, పైల విజయ్, సామంతుల చిన్నారావు,గుమ్ములూరు వెంకటరమణ,గొల్ల నాగేశ్వరరావు, నోమ్స్ మధు,ముద్రగడ వీరేంద్ర, వానపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రంజక పాలన చంద్రబాబుకే సాధ్యం

### - వేలంక సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 8 :** ప్రజారంజక పాలన చంద్రబాబుకే సాధ్యమని జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు.

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేసారు. రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీలా తమది పరదాల పాలన కాదని, ప్రజాపాలన అని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

ఒకేసారి 4 వేల పెన్షన్ పెంచడం,ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, ఒకేసారి 67 లక్షల మందికి 13 వేలు తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు... ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందన్నారు. జగ్గంపేట నియోజవర్గలో విద్య, వైద్యం, ఉపాధి, నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో నియోజవర్గం అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చదరం



చంటిబాబు, కుర్ల చినబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, బో దిరెడ్ల సుబ్బారావు, సర్పంచ్ రాయుడు బాబురావు, ఇంటి చెల్లబాబు, బేతాళ బాబ్జి, గండే రామలక్ష్మణమూర్తి, గండే వివి సత్యనారాయణ, గండే రాయుడు, ఎరికిరెడ్డి రాజబాబు, ఇరికిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడికి వంద మీటర్ల దూరంలో పొగాకు విక్రయాలపై జరిమానాలు





**అమలాపురం పెన్ పవర్ జూలై 8 :** ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఐ పోలవరం ముమ్మిడివరం, అమలాపురం, తదితర మండలాల్లో అన్ని స్కూల్స్ కాలేజ్ పరిధిలో 100 మీటర్ల దూరంలో ఉన్న బడ్డీ షాప్స్, ఇతర శాఖ నెట్ లో కూడా పొగాకు ఉత్పత్తులు, అమ్ముతున్నారేమో చెక్ చేసి స్కూల్ కి 100 మీటర్ల దూరంలో పొగాకు ఉత్పత్తుల అమ్ముతున్న వారి మీద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు





**టీ.నర్సాపురం, పెన్ పవర్, జులై 8 :** కృష్ణాపురం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మనసున్న మారాజు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 59మంది పేద మహిళలకు కూరగాయలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ముఖ్య వేణుగోపాల్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ రైతులకు రుణమాఫీ, పండిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, మహిళలకు పావలా వడ్డీకే డ్వాక్రా రుణాల వంటి సంక్షేమ కార్యక్రమాలతో వైయస్సార్ పరిపాలనా కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణ యుగంగా నిలిచిపోయిందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించి అభివృద్ధి పథంలో నడిపించడంలో తండ్రి నాలుగడుగులు ముందుకు వేస్తే, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా కష్ట కాలంలో కూడా మడమ తిప్పక పది అడుగులు ముందుకు వేశారని అన్నారు. గ్రాఫిక్స్ ల, మ్యాజిక్కుల జిమ్మిక్కుల మోసపూరిత పరిపాలనలా కాకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే నిజమైన సంక్షేమ పాలన కోసం జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైన ఉన్నదని అన్నారు. అదే వైయస్సార్ కి మనమిచ్చే నిజమైన కృతజ్ఞత నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జరభల రాజు భూక్యా భిగనాధం. భూక్యా సత్యం. భూక్యా రాములు. జరభల రమేష్, జరభల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో నిలిచిన నాయకుడు రాజశేఖరుడు

### ఘనంగా ప్రజా సంక్షేమం ప్రజలకు చేరువ చేసిన వైయస్ జయంతి



**కూనవరం, పెన్ పవర్, జూలై 8 :** ప్రజా సంక్షేమం,పేద ప్రజలకు ఉచితంగా కార్పోరేట్ వైద్యం, చదువు అందించిన ప్రజా నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కూనవరం,నరసింగ పేట, కాచవరం గ్రామాలలో జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ,బీసీ సెల్ జిల్లా నాయకులు ఆవుల మర్యాద దాసు,పార్టీ మండల అధ్యక్షుడు ఆలూరు కోటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ,ఫీజు రియంబర్స్మెంట్,మహిళలకు సున్నా వడ్డీ రుణాలు,108, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల మనసుల్లో నిలిపేలా చేశాడని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే నా సంక్షేమంగా భావించి తండ్రికి తగ్గ తనయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ హాయంలో గ్రామ స్వరాజ్యం కోరుతూ గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినటు వంటి గొప్ప నాయకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది కాలం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని రానున్న కాలంలో ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,పాలు బ్రెడ్ మరియు కాచవరంలో పేదలకు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొమ్మాని అనంతలక్ష్మి,నూపా వెంకన్న బాబు,సర్పంచులు కారం పార్వతి, సున్నం అభిరామ్,కట్టం లక్ష్మి, నాయకులు గుజ్జా బాబు,అరవ దివాకర్,నోముల కొండలరావు, ఇంటి పూర్ణయ్య, గంగాధర్ రావు, భారత మూర్తి, గల కొమ్మని మోహన్ రావు, వీర్రాజు, సునీత, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వకులమాత అన్నదాన భవనానికి విరాళం

### దివాకర్-సరళాదేవి దంపతుల కుటుంబ సభ్యులచే 1,05,001 సమర్పణ



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 9 :** ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ వకులమాత అన్నదాన భవనానికి భక్తుల సహకారం పెరుగుతోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ దుండిగల్‌కు చెందిన భక్తులు ఏలూరి ఎస్.ఎస్. దివాకర్%-%సరళాదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి 1,05,001 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేసిన అనంతరం అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు దంపతులకు శ్రీ స్వామివారి చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, “వకులమాత అన్నదాన భవనం నిర్మాణానికి భక్తుల ఆదరణ అభినందనీయమైనది. భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులకు అన్నదాన సేవలు అందించేందుకు ఈ భవనం ప్రధాన పాత్ర పోషించనుంది,” అని తెలిపారు. దివాకర్ దంపతులు మాట్లాడుతూ, “ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధిలో భాగం కావడం ఎంతో ఆనందదాయకం. స్వామివారి ఆశీస్సులతో మా కుటుంబం శాంతి, సమృద్ధి పొందుతుందని ఆశిస్తున్నాం,” అని పేర్కొన్నారు. ప్రస్తుతం అన్నదాన భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తుల సహకారంతో ఈ భవనం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉన్నది. అధికారులు భావిస్తున్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధి

### నివారణకు అవగాహన కార్యక్రమం



**అల్లవరం, పెన్ పవర్, జులై 08 :** జాతీయ కీటక జనిత వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు బెండమూర్లంక లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించడమైనది. ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న సచివాలయం యందు ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాలు పనితీరును పరిశీలించడమైనది. ఆయా కార్యక్రమాలు పనితీరును మెరుగుపడుచుట ద్వారా డెంగ్యూ, మలేరియా వ్యాధుల వ్యాప్తి అరికట్టడం సాధ్యమవుతుందని తెలియజేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ పరిశీలించనమైనది ఆశా కార్యకర్తల సమా వేశంలో యావన్మంది సిబ్బందికి కీటక జనిత వ్యాధుల గురించి అవగాహన కల్పించి సూచనలు సలహాలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వారితో పాటు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సూర్య నగేష్ సబ్ యూనిట్ అధికారి ఎన్విరామారావు పర్యవేక్షకులు రంగనాథ్, ఆరోగ్య కార్యకర్తలు వినయ్, సత్యనారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం వైఎస్ఆర్‌దే



**టీ నర్సాపురం, పెన్ పవర్, జూలై 8 :** బొర్రంపాలెంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ప్రజల కోసం అందించిన సేవలను, సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా పలువురు నాయకులు గుర్తు చేశారు. విద్య వైద్యుని పేదలకు అందించి తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందటమే కాకుండా అపర భగీరధుడు రైతుబంధువు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి, జయంతి వేడుకలను జరిపారు. అల్పాహారం పంచిపెట్టి, జోహార్ వైయస్ఆర్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లా రమేష్,కార్యదర్శి రాజబోయిన రమేష్, బత్తుల రమేష్, కొనకళ్ళ సర్వేశ్వరరావు, గుండె పాండురంగ,గొడుగురాజు, తోట రమేష్, జక్కయ్య, పొట్టేలు ఏడుకొండలు, ముత్యాల వెంకటేశ్వరరావు,చిల్లర ప్రకాష్ రావు, గుండె గంగయ్య, మారుమూడు చిన్న వెంకటేశ్వరావు, కలపర్తి రామకృష్ణ, కాకర్ల పండు,తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం వైసీపీకి గర్వకారణం



**మండపేట. పెన్ పవర్. జూలై 8 :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఐవీఆర్ సర్వేలో మండపేట పురపాలక సంఘం రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించి గుర్తింపు పొందడం వైసీపీ పాలకవర్గానికి గర్వకారణమని వైసీపీ టౌన్ మాజీ అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో మండపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణికి వైసీపీ నేతలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండపేట మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో ఆమెను దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్, బాపిరాజు మాట్లాడుతూ వైసీపీ కౌన్సిల్ హయంలో ఈ అవార్డు రావడం పార్టీకి గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ నీలం దుర్గమ్మ, వైసీపీ నాయకులు షేక్ అలీ ఖాన్ బాబా, యర్రగుంట అయ్యప్ప, సాధనాల శివ భగవాన్, పేరూరి మాధవి, కొమ్మోజు నాగేశ్వరరావు, బలుసుపాటి సూర్యకుమారి, కనికెళ్ళ ప్రసాద్, కనికెళ్ళ పల్లవి, పొలమాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు, పేదల సంక్షేమమే లక్ష్యం

## - ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



**చింతూరు, పెన్ పవర్, జూలై 8 :** రాష్ట్రాభివృద్ధికి సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం ప్రభుత్వం దూసుకుపోతుందని, పేదల సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలనకు తొలి అడుగు వేస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తెలిపారు. విలీన మండలాల్లో పర్యటనల భాగంగా మంగళవారం ఆమె చింతూరు మండలంలోని నిమ్మలగూడెం గ్రామాన్ని సందర్శించారు. జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్, ఆయుర్వేద వైద్యులు, ప్రముఖ తెలుగుదేశం నాయకుడు మహమ్మద్ జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆమె, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు, దీపం పథకం, తల్లికి వందనం, మహిళలకు ఆగస్టు 15 నుండి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ సంకల్ప బలాన్ని సూచిస్తున్నాయన్నారు. సబ్సిడీ డబ్బులు పోస్టల్ ఖాతాల్లో జమ కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, సంబంధిత ఖాతాలను పునః సమీక్షించాలని సూచించారు. మహమ్మద్ జమాల్ ఖాన్ సేవలు గురించి ఆమె మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తున్న ఆయన సేవలు అభినందనీయం. పేద కుటుంబాల్లో పిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం, అగ్నిప్రమాద బాధితులకు ఇంటి నిర్మాణ సహాయం, వరదలలో ఇళ్లు కోల్పోయినవారికి నిత్యావసర సరుకులు, ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు తక్షణ సాయం, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి హ్యాండ్‌బోర్లు ఏర్పాటు వంటి సేవలతో ఆయన ముందున్నారు. ఇటువంటి మహోన్నత వ్యక్తి పార్టీకి అవసరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్‌ను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. తరువాత శిరీష దేవి, టిడిపి నాయకులు కలిసి ఇటీవల మృతిచెందిన సీనియర్ నాయకుడు తివారి మధుసూదనరావు కుటుంబాన్ని పరామర్శించి భరోసానిచ్చారు. అలాగే ఎస్టీ కాలనీలో ముత్యాలమ్మ గద్దె వద్దకు వెళ్లి హారతి సమర్పించి, కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు యండి జహంగీర్, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, తుర్రం తమ్మయ్య, దొంత మంగేశ్వరరావు, ముప్ప శ్రీనివాసరావు, ఓబులేనేని రామారావు చౌదరి, చందు, పూట్టి రమేష్, కిలారి వెంకన్న, గడేసుల రంజిత్ కుమార్, మల్లెల్లి వెంకటేశ్వరరావు, మంగ వేణి, తుర్రం ముత్తయ్య, అనిగి చంద్రయ్య, కరణం లక్ష్మణ్, మంగ వేణి , బిజెపి నాయకులు దాసరి వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి, బేడే సతీష్, తీగల కవిత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాహిత పథాలకు పెట్టిన పేరు వైయస్సార్





**రాజవొమ్మంగి: పెన్ పవర్ జులై 07 :** ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతిని మంగళవారం రాజవొమ్మంగిలో వైభవంగా నిర్వహించారు. స్థానిక కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి గారు వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం డాక్టర్ వైయస్సార్ చూపిన ప్రజాసేవ మార్గాన్ని గుర్తు చేస్తూ, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. ప్రజల కోసం పాలనలో మార్గదర్శకుడిగా నిలిచిన వైయస్సార్ జయంతిని ప్రతి గ్రామంలో జరుపుకోవాలన్నది నాయకుల ఆకాంక్షగా కనిపించింది.

### జూలై పదవ తేదీన మెగా పేరెంట్ మీట్

# తల్లిదండ్రులు కొంత సమయం వెచ్చించి సమావేశానికి హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, జులై 8 : జూలై 10వ తేదీన గురువారం నిర్వహిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి (పేరెంట్, టీచర్ మీటింగ్) తల్లితండ్రులు కొంత సమయం వెచ్చించి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ గత ఏడాది పేరెంట్ మీట్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అందులో ఒక పేరెంట్ నుంచి అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సారి నిర్వహిస్తున్న పేరెంట్ మీట్ సందర్భంగా మరికొందరి తల్లితండ్రుల, సంరక్షకుల అభిప్రాయాల్ని వెల్లడించే అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో ప్రతి ఒక్క విద్యార్థి తల్లితండ్రులు, వారి సంరక్షులు హాజరై విలువైన సూచనలు సలహాలు ఇచ్చి మరింత మెరుగైన ఫలితాలు సాధించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. జిల్లాలోని 960 ప్రభుత్వ పాఠశాలల, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలతో పాటుగా 568 ప్రైవేటు యాజమాన్యాల సంస్థలలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా పేరెంట్ మీట్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

"ఏక్ పేడ్ మాకే నామ్" (తల్లి పేరుతో ఒక మొక్క) చిన్నారులతో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అటవీ




శాఖ ఆధ్వర్యంలో సేకరించిన మొక్కలను ఆయా పాఠశాలలకు పంపించే కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు. మెగా పేరెంట్ మీట్, మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి అవసరమైన నిధులను సర్వ శిక్ష అభియాన్ ద్వారా ఇప్పటికే ఆయా స్కూల్స్‌కి విడుదల చెయ్యడం జరిగిందన్నారు. ఈ సమావేశం దృష్ట్యా మధ్యాహ్నం భోజన పథకం కింద అవసరమైన సామాగ్రి పౌర సరఫరాల శాఖ ఎమ్ ఎస్ ఎల్ పాయింట్ ద్వారా పంపించినట్లు తెలియ చేశారు. పిల్లలు ఇచ్చిన ఆహ్వానం మేరకు తప్పకుండా కొంత సమయం వెచ్చించి సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మీ సందర్శన సమయంలో ఆయా పాఠశాలల్లో ఇంకా మెరుగైన వసతులు కల్పించడం కోసం తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. పేరెంట్ మీట్ సమావేశంలో విద్యార్థులందరి ప్రగతి నివేదికతో పాటుగా వారి ఆరోగ్య పరీక్షలు పూర్తిచేసి, వారి ఆరోగ్య సమాచారాన్ని పేరెంట్, టీచర్ సమావేశంలో తల్లిదండ్రులకు తెలియజెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్న ఈ మెగా పేరెంట్ మీట్ లో స్థానిక ప్రజా ప్రతినిధులు, మంత్రులు, శాసనసభ్యులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తప్పక పాల్గొనాలని కోరారు. ఇది ఒక జిల్లా లేదా గ్రామ స్థాయి సమావేశంలా కాకుండా ప్రతి పాఠశాలలో పేరెంట్ మీట్ సమావేశం మీ వంతుగా పాల్గొని ప్రధానోపాధ్యాయులకు, పేరెంట్ కమిటీ సభ్యులకు తమ విలువైన సూచనలు సలహాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ తెలియజేశారు.

## రైతులు విధిగా విత్తన శుద్ధి చేసుకోవాలి

### - పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎఓ, సుధా మాధురి



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 8 :** సార్వా సీజన్ మొదలవుతుంది కాబట్టి రైతులు విధిగా విత్తన శుద్ధి చేసుకుని నారుమడులు వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం ఎస్ తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ,సుధా మాధురి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు విత్తన శుద్ధి చేసుకుని నారుమడులు వేసుకోవడం వలన పంటను చీడ పీడల నుండి రక్షించుకోవడమే కాకుండా, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు న్నారు. కౌలు రైతులు తప్పకుండా కౌలు కార్డులు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాగాపు బాబురావుకు టిడిపి నేతల నుంచి హార్దిక శుభాకాంక్షలు...

### ఇందుకూరుపేట సొసైటీ చైర్మన్‌గా నియామకం పట్ల హర్షం



**దేవిపట్నం,పెన్ పవర్,జూలై8 :** తెలుగుదేశం పార్టీకి మూడు దశాబ్దాలకు పైగా విశేష సేవలందించిన మాగాపు బాబురావును ఇందుకూరుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ గా నియమించడాన్ని మండలంలోని టిడిపి నాయకులు హర్షంతో స్వాగతించారు. విజయపదం గ్రామానికి చెందిన బాబురావు 33 సంవత్సరాలుగా టీడీపీకి అంకితంగా పనిచేస్తున్నారు.విద్యా కమిటీ చైర్మన్,మండల యువత అధ్యక్షుడు,మండల పార్టీ అధ్యక్షుడు,జిల్లా యువత కార్యదర్శి,జిల్లా రైతు కార్యదర్శి,రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా ఆయన అనేక పదవులు నిర్వహించారు.ప్రస్తుతం దేవిపట్నం మండల క్లస్టర్ ఇంచార్జిగా కొనసాగుతున్నారు. పార్టీ బలోపేతానికి ఆయన నిరంతరం కృషి చేస్తూ గ్రామ స్థాయిలో కార్యకర్తలకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారని పార్టీ నేతలు గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీకి మాగాపు బాబురావు చేసిన సేవలను గుర్తించి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాలు శిరీషదేవి ఆయనను చైర్మన్ పదవికి నామినేట్ చేయడం పట్ల పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే శిరీషకు ధన్యవాదాలు తెలిపారు.మాగాపు బాబురావుకి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.

# జీతాల కోసం పాదయాత్ర చేపట్టిన కార్మికులు

## కార్మికుల సమ్మెతో 5 మండలాల్లో నిలిచిన త్రాగునీటి సరఫరా






**గోకవరం, పెన్ పవర్, జులై 08 :** తమకు రావాల్సిన 19 నెలల జీతాలను ప్రభుత్వం తక్షణం చెల్లించాలంటూ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి త్రాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులు గోకవరం నుండి రాజమహేంద్రవరం ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు తమ సమస్యలను గుర్తించి వెంటనే తమ జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ, ఆరోగ్య భీమా వంటి సదుపాయాలు వర్తింప చేయాలని సత్యసాయి పథక కార్మికులు కోరారు.

పందొమ్మిది నెలలుగా జీతాలు రాకపోవడంతో తమకు కుటుంబ పోషణ భారంగా మారిందని పిల్లలకు సరియైన చదువులు చదివించలేకపోతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో కొద్దిగంటలపాటు కార్మికులు రాజమహేంద్రవరం ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయం గేటు వద్దనే బైఠాయించారు. కార్మికుల సమ్మెతో ఐదు మండలాల్లోని సుమారు 90 గ్రామాలకు గోదావరి త్రాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## మధుసూదన్ భార్యను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష దేవి



**చింతూరు, పెన్ పవర్, జూలై 8 :** అనారోగ్యంతో ఇటీవల మరణించిన చింతూరు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు తివారి మధుసూదనరావు కుటుంబాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించారు. మృతుడి సతీమణి విజయభాస్కర్‌ను ఇంటికి వెళ్లి ఓదార్చిన ఆమె, ఈ దుఃఖ సమయంలో తాము పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ మధుసూదన్ రావు స్వర్గస్తులైనప్పటికీ ఆయన కుటుంబానికి పార్టీలో మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. ఆమె వెంట టిడిపి మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, జమాల్ ఖాన్, జహంగీర్, ఆసిఫ్, శ్రీరామ్ రెడ్డి, కట్ట శంకర్, సురేష్ చౌదరి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## గుర్తుతెలియని మహిళ యాక్సిడెంట్‌లో మృతి..

## మరో గుర్తుతెలియని వ్యక్తి మృతి..





**అడ్డతీగల ,పెన్ పవర్ జులై 8 :** అడ్డతీగల మండలం తుంగమడుగులు గ్రామ సమీపంలో మంగళవారం గుర్తు తెలియని మహిళ రోడ్డు ప్రమాదానికి గురై మరణించింది. వివరాల్లోకి వెళితే ఈ మహిళ రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి మరణించిందని స్థానికులు తెలిపారు అని పోలీసులు తెలిపారు. ఈ మహిళ కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ మహిళ ప్రమాదానికి గురైన వెంటనే స్థానికులు దుప్పులపాలెం సిహెచ్ సి కి చికిత్స నిమిత్తం తరలించగా,అప్పటికే ఆ మహిళ మృతి చెందినట్లుగా డ్యూటీ డాక్టర్ తెలిపారు అని పోలీసులు తెలిపారు. మృతురాలు వయసు 30 నుండి 40 సంవత్సరాలు ఉండవచ్చని పోలీస్ వారు తెలిపారు. అడ్డతీగల పోలీస్ స్టేషన్లో యాక్సిడెంట్ కేస్ నమోదు అయినట్లు పోలీసు తెలిపారు. అలానే అడ్డతీగల మండలం భీముని పాకలు శివారు బోడ కొండమ్మ తల్లి గుడి సమీపంలో గుర్తుతెలియని మృతదేహం పోలీసులు గుర్తించారు ,మృతుడు సుమారు ఐదు అడుగుల ఏడు అంగుళాలు ఉండి, శరీరంపై పసుపు రంగు డిజైన్ ఉన్న షర్టు ధరించాడని, నల్ల రంగు చెప్పులు తో ప్రదేశంలో పడి ఉండడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పై గుర్తులతో ఉన్న వ్యక్తి ఎవరైనా గుర్తుపడితే అడ్డతీగల సర్కిల్ ఆఫీస్ కి గాని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సీఐ బి.నరసింహమూర్తి ఎస్సై వినోద్ తెలిపారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**గంగవరం, పెన్ పవర్ జూలై 8 :** మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన గంగవరంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఎజ్జు వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ సిహెచ్ రఘునాథ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. కేక్ ని కట్ చేసి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, సర్పంచులు మరిడమ్మ, కే లక్ష్మి, లీలావతి, సొసైటీ మాజీ డైరెక్టర్ పండా సిద్ధార్థ, నెల్లిపూడి సొసైటీ మాజీ అధ్యక్షులు ఎస్ ఏసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలిమూరి సత్యనారాయణ, కే సత్యవతి, రామకృష్ణారెడ్డి బాబ్జి, జగదీష్, సతీష్, పాపారావు, దాసరి వెంకటేశ్వరరావు, శివ, బాబీ, మేడిశెట్టి శ్రీనివాస్, వీర బాబు, చిట్టిబాబు, బుర్రే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# తునికాకు సేకరణ డబ్బులు తక్షణమే చెల్లించాలి

### ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు :సీపీఎం డిమాండ్




**చింతూరు, పన్ పవర్ జూలై 8 :** ఏప్రిల్, మే నెలలలో తునికాకు సేకరించిన కార్మికులకు నేటికీ డబ్బులు చెల్లించకపోవడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. చింతూరు డివిజన్‌లో తునికాకు కార్మికుల సమస్యలపై మంగళవారం నిర్వహించిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సీసం సురేష్ మాట్లాడారు. ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. కార్మికులు రెండు నెలల క్రితమే తునికాకు సేకరించినా, ప్రభుత్వం ఇప్పటికీ రూ.3.90 చెల్లించలేదు. కాంట్రాక్టర్లు తమ భాగం చెల్లించగా, ప్రభుత్వం మాత్రం ఆలస్యం చేస్తోంది అని మండిపడ్డారు. 2012 నుండి పెండింగ్‌లో ఉన్న బోనస్ డబ్బులు ఇప్పటికీ చెల్లించలేదని, కేవలం 2021 బోనస్ మాత్రమే ఇచ్చారని, ఇది కార్మికుల కష్టాలను మరిచినట్లేనన్నారు. వడదెబ్బలు, అడవిలోని ప్రమాదాలు, అనారోగ్యం వంటి పరిస్థితుల్లో పని చేసిన కార్మికులకు న్యాయం జరగాలన్నారు. రాయల్టీ పేరిట కాంట్రాక్టర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి, కార్మికులకు ఇవ్వకపోవడం దారుణం. తునికాకు టెండర్లలోనూ, చెల్లింపుల వ్యవహారంలోనూ తీవ్రమైన నిర్లక్ష్యం ఉంది అని ఆరోపించారు. తక్షణమే తునికాకు డబ్బులు, బోనస్ చెల్లించకపోతే డివిజన్ డీఎఫ్ఓ కార్యాలయం, ఐటిడిఏ కార్యాలయాల ముట్టడే మా తదుపరి చర్య అని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, పట్రా రమేష్, వీరబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి



**గంగవరం, పెన్ పవర్, జూలై 8 :** ఉద్యానవన పంటల పెంపకం ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాత రామవరం లో వనం మనం కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ ద్వారా పండ్ల మొక్కల నాటే కార్యక్రమాన్ని ఆయన లాంచనముగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కారం సీతారామన్న దొర ,సర్పంచ్ పార్వతి ,కుంజుం వెంకటేశ్వర్ల దొర, కొర్రపు వీరబాబు, నరమాల శ్రీను ,పుట్టపల్లి నీలాలమ్మ, బాబురావు, ప్రతాప్ దొర ,అప్పన్న దొర తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**కొవ్వూరు, పెన్ పవర్, జూలై 8 :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు కొవ్వూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంచి పెట్టడం జరిగింది. అదే క్రమంలో తాళ్లపూడి మండలంలోని పెద్దేవం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్యకార్మికుల జీతాలు

## ఆరువేలు నుండి 15 వేలకు పెంచాలి

### - సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర



**కిర్లంపూడి పెన్ పవర్ జులై 8 :** నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు 6 వేల రూపాయలు ననుండి 10,వేలు లోపు జీతం ఇస్తున్నారని, 15 వేల రూపాయలు జీతం ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. చాలీచాలని జీతాలతో ప్రతిరోజు అప్పు చేస్తేనే గాని ఇల్లు గడవని పరిస్థితుల్లో ఉన్నారని, పారిశుధ్య కార్మికులు సంతోషంగా ఉంటేనే స్వచ్ఛ గ్రామం,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం అవుతుందని వీరికి 15000 రూపాయలు పైన జీతాలు యిచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అట్టడుగునున్నటువంటి నిరుపేద కుటుంబాలు దినదినాభివృద్ధి చెందడానికి అక్షరాస్యత, బాల్యవివాహాల నిర్మూలన, బడి ఈడు పిల్లలందరినీ బడికి పంపించుట,చెడు వ్యసనాలు వదిలి మంచి మార్గంలో నడవాలని, కులమత రహిత నవ సమాజం కోసం అందరూ కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర బూరుగుపూడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ప్రజలను కోరారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత అన్న మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.10 తేదీన తేదీన పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు.

## కాండ్రకోటలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహా నేత డాక్టర్ వైఎస్ రాజ శేఖరరెడ్డి జయంతి వేడుకలు మండల పరిధిలోని కాండ్ర కోట గ్రామంలో మంగళ వారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్దాపురం జడ్పీటీసీ సభ్యుడు గవరసాన సూరిబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదలను, రైతులను ఆదుకొనేందుకు ఆయన ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. పేదవాడు గొప్పవాడు కావాలి రైతు కావాలి అని కలలుగని వాటిని సాకారం చేసిన గొప్ప నాయకుడు వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గవరసాన రాజశేఖర్, జాగు వీరభద్రరావు, పల్ల గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గంటల్లో మిస్సింగ్ కేసును చేదించిన అంగర పోలీసులు

### - ఇద్దరు మైనర్ బాలికలను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత



**మండపేట. పెన్ పవర్. జూలై 8 :** కేవలం నాలుగు గంటల్లో 14 ఏళ్ల ఇద్దరు మైనర్ బాలికలను పట్టుకొని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన అంగర పోలీసుల సేవలు ప్రశంసనీయమని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బీ.కృష్ణారావు అన్నారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించి ఈ కేసు చేదనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కపిలేశ్వరపురం మండలంలోని అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మైనర్ బాలికలు కనిపించడం లేదని తల్లి తండ్రులు చేసిన ఫిర్యాదుపై మిస్సింగ్ కేసు నమోదు చేసిన మరుక్షణమే దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి, కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే 14 ఏళ్ల ఇద్దరు మైనర్ బాలికల మిస్సింగ్ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి వారిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు తీసుకువచ్చారని తెలిపారు.

ఈ ఘటనలో బాధిత కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. దీంతో తల్లితండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని ఈ కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నట్టు తెలిపారు. అధునా తన సాంకేతికత, సమాచార సేకరణ సమన్వయం ద్వారా క్లూస్ ట్రేస్ చేసి, ఆ బాలికలను తక్కువ సమయంలోనే గుర్తించినట్టు చెప్పారు. తమ బిడ్డలను సురక్షితంగా ఇంటికి తీసుకువచ్చి అప్పగించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి బాలికల తల్లి దండ్రులు, బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాల ఆనందం, నిస్సహాయత తొలగి ముఖాలపై చిరునవ్వు చేరింది. కేసును గంటల వ్యవధిలోనే ఛేదించిన రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, ట్రైనీ డీఎస్పీ పీ ప్రదీప్, సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ దొరరాజు, అంగర ఎస్సై వీ కిషోర్ లను, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ తరహా ఘటనలపై తక్షణమే స్పందించడం పోలీసులుగా తమ కర్తవ్యం అన్నారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి బాలికలను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన అధికారుల సేవలను ఆయన ప్రశంసించారు.

## వాతావరణ పరిరక్షణే మన బాధ్యత: పితాని వెంకట్

### 10 లక్షల వ్యయంతో చేపట్టబోయే డ్రైనేజీ, రోడ్డు పనులకు శంకుస్థాపన



**పెనుమంట్ర,పెన్ పవర్,జూలై 8 :** వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పొలమూరు గ్రామంలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి నడిపిస్తోంది. గత పాలనలో చోటుచేసుకున్న వైఫల్యాలను సరిదిద్దుతూ, సంక్షేమం-వికాసం అనే ద్విశక్తులతో ముందుకు సాగుతున్నదని చెప్పారు. ప్రత్యేకంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడిన వెంకట్ సురేష్, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. గతంలో పింఛన్ల పెంపు నాలుగేళ్లు పట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక తొలి సంతకంతోనే పెంచారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమవుతాయని ప్రజలు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సౌకర్యం అమల్లోకి వస్తుందని, ఇది మహిళలకు ఇచ్చిన హామీలో భాగమని అన్నారు.

**డ్రైనేజీ పనులకు శంకుస్థాపన :** ఈ కార్యక్రమంలో భాగంగా వెంకట్ సురేష్ పొలమూరు గ్రామంలోని పితాని సత్యనారాయణ కాలనీలో సుమారు 10 లక్షల వ్యయంతో చేపట్టబోయే డ్రైనేజీ, రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి సంక్షేమం కోసమే పరిమితమైంది. కానీ ఇప్పటి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, పెనుమెత్స



టీడీపీ అధ్యక్షులు వివేక రాఘవేంద్ర రాజు, జనసేన నాయకులు తోరం వెంకన్నబాబు, కూటమి నాయకులు కదలి ఏడుకొండలు, వరికుటి సాయి కిషోర్, చింతపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హార్టికల్చర్ కార్యక్రమంలో పండ్ల మొక్కల పెంపకం






**గంగవరం, పెన్ పవర్ , జూలై 8 :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గంగవరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కూటమి ప్రభుత్వం హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నది. ఈ నేపథ్యంలో మంగళవారం గంగవరం గ్రామంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సీపీఆర్&ఆర్డి సూచనల మేరకు, గ్రామపంచాయతీలలో పండ్ల తోటల పెంపకం, ఇతర కమ్యూనిటీ హార్టికల్చర్ పనులు ప్రారంభమయ్యాయి. గంగవరం గ్రామానికి చెందిన రైతు కట్రం రామారావు పొలంలో జీడి మామిడి మొక్కలను నాటే కార్యక్రమం జేఈ టి.వి.వి. పద్మనాభం ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఎండపల్లి పంచాయతీ ఎండపల్లి గ్రామంలో రైతులు కోటం రామన్న దొర, కోటం అబ్బాయి దొర పొలాల్లో జీడి మామిడి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి 3 మండలాలకు చెందిన అగ్రికల్చర్ అధికారి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, భూత్ ఇంచార్జులు కొమ్మన చిన్నారావు, సారపు సత్య వేణి, బీజేపీ నాయకులు కుంజం రమేష్, వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్లు చిన్నాల దొర, నర్సి బాలరాజు, ఎండపల్లిలో సీతాదేవి, మాజీ సర్పంచ్ నర్సి సూరమ్మ, రేవుల అబ్బాయి రెడ్డిలు పాల్గొన్నారు.

## యుజెపురం సుపరిపాలనకు "తొలి అడుగు" కార్యక్రమం





**శంఖవరం, పెన్ పవర్, జూలై 8 :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని యుజెపురం గ్రామంలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నేతృత్వం వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రతి కుటుంబానికి సేవలు అందించడం అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శనంలో "తొలి అడుగు" కార్యక్రమం ప్రజల అభివృద్ధికి మార్గసూచిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కన్నబాబు, మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు, మీసాల రాజు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్న శివ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు, సీనియర్ నేతలు పర్వత సురేష్, పోలం చిన్నా, గ్రామ నాయకులు వట్టికోళ్ల కృష్ణ, గాది తాతాజీ, కర్రి శివాజీ, మందపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ద్వారా ప్రాణ దానం : మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 8 :** ఆరోగ్యవంతమైన యువత రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలు కాపాడవచ్చని మాజీ మంత్రి వైసిపి పిఏసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం అన్నారు. 76వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ లో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముద్రగడ పద్మనాభం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రమాదాలకు భారీన పడిన వారికి అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, జడ్పిటిసిలు బేహర రాజేశ్వరి, గొల్లు దివానం, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, బెహరా దొరబాబు, బదిరెడ్డి గోవింద్, గొల్లపల్లి సురేష్, వాసిరెడ్డి జమీల్, సకురు గుర్రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య





**చింతూరు, పెన్ పవర్, జూలై 8 :** కొత్తపల్లి పంచాయతీ పరిధిలో విషాదం చోటు చేసుకుంది. గొందుగూడెం గ్రామానికి చెందిన సిరమయ్య కుమార్తె కూర జయ (వయసు 20) ఉదయం ఎనిమిది గంటల సమయంలో తన పొలంలో ఉన్న విప్ప చెట్టుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రంపచోడవరం కాలేజీలో చదువుతున్న జయ, కళాశాల నుండి ఇంటికి తిరిగొచ్చిన కొద్ది సేపటికే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న మోతుగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సాదిక్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వైయస్ విగ్రహాన్ని శుభ్రం చేసిన వీరాభిమాని



**వై.రామవరం,పెన్ పవర్, జులై 8 :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని జన్మదిన సందర్భంగా నీటితో కడిగిన వీరాభిమాని. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండలంలో చవిటి దిబ్బలలో ఉన్న విగ్రహాన్ని ఆ గ్రామంలో ఉన్న కడబాల సీతమ్మ మంగళవారం ఉదయం నీటితో శుద్ధి చేసిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు వైయస్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

## కామరాజుపేట సొసైటీ ఛైర్మన్‌గా పిర్ల వెంకటేశ్వరరావు

**గోకవరం, పెన్ పవర్, జులై 08:** మండలంలోని కామరాజుపేట వ్యవసాయ సహకార సంఘం ముగ్గురు సభ్యుల కమిటీ పర్సన్ ఇంఛార్జి ఛైర్మన్‌గా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సూచనలతో కామరాజుపేట గ్రామానికి చెందిన పిర్ల వెంకటేశ్వరరావు నియమితులైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఇతర సభ్యులుగా కొత్తపల్లి గ్రామానికి చెందిన ఈదిబిల్లి కొండబాబు,మల్లవరం గ్రామానికి చెందిన గంటా వీరబాబు నియమితులయ్యారు.

## ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వ ప్రొత్సాహం



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 08 :** మండలంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఎన్ఆర్జీఈఎస్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రొత్సాహం అందిస్తుందని ఎంపీడీఓ ఏ రాజు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జొన్నాడ గ్రామంలో ఎన్ఆర్జీఈఎస్ పథకంలో భాగంగా అందిస్తున్న రాయితీతో సాగు చేస్తున్న ఉద్యాన రైతు తాడి సూర్యప్రభకు చెందిన భూమిలో మంగళవారం వారు తైవాన్ జాతికి చెందిన జామ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన రైతులందరూ ఉద్యాన పంటల రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీ ఓ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్,ఏపీఓ జి.అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శి చిర్రా సుభాష్,కొత్తపేట బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, ఆలమూరు నీటి సంఘం అధ్యక్షులు వైట్ల గంగరాజు, చింతలపూడి శ్రీనివాస్,కట్టా ప్రసాద్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, భావన శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 08 :** జన హృదయ నేత అపర భగీరథుడు, రైతు భాంధవుడు, పేదల ఆశాజ్యోతి, ఆరోగ్యశ్రీ ప్రధాత, దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి ఈ జయంతి వేడుకలను నిర్వహించారు. వైయస్ఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఆలమూరులో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచ్ నేలపూడి లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు నేతృత్వంలో స్థానిక బస్టాండ్ వద్ద నెలకొల్పిన విగ్రహం వద్ద పార్టీ నేతలు వైయస్ జయంతి వేడుకలను జరిపారు.అనంతరం సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గా భవాని, ఎంపీటీసీ ఉన్నమట్ల విజయకుమారి, సర్పంచ్ కట్టా శ్రీనివాస్, గుణ్ణం రాంబాబు, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), తాడి మెహర్ ఆదిత్య రెడ్డి,నాంద్ర నాగమోహన్ రెడ్డి, నెక్కంటి వెంకట్రాయుడు (బుజ్జి),కోలా నాని, నాతి కుమార్ రాజా, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాస్, దొడ్డవరపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భజే ఆంజనేయం





**సామర్లకోట, పెన్ పవర్ జూలై 8 :** శ్రీరామ భక్తాగ్రేసరుడు, భక్త కోటి ఆరాధ్య దైవం ఆంజనేయ స్వామికి మంగళవారం భక్తులు పలు విశేష పూజలు చేసి తరించారు. పెద్దాపురం పట్టణానికి చెందిన భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు, సనాతన ధర్మ గీతా ప్రచారకులు అయిన మల్లిఖార్జునస్వామి ఆధ్వర్యంలో సామర్లకోట పట్టణంలో గల వెలం వీధి రామాలయంలో ఆంజనేయస్వామిని ఆరాధిస్తూ తమలపాకుల పూజ నిర్వహించి హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీరామ నామస్మరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునస్వామి భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆంజనేయ స్వామివారు ఎక్కువగా తమలపాకు తోటలలోనూ, అరటి తోటలలోనూ విహరిస్తారని, ఆయన రుద్ర సంభూతుడని అన్నారు. తమలపాకులు శాంతినిస్తాయని, అందువలన తమలపాకులతో పూజించడం వలన మనకు కూడా శాంతి, సుఖము లభిస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు నేతి వీరభద్రరావు, కార్యదర్శి సత్యకుమార్, కొరుప్రోలు సత్యనారాయణ, సుభద్ర, ధీరజ్, లోకేష్, సాయిదేవ్, రొంగల రాము, నాగలక్ష్మి, గంగాభవాని, యశస్విని, కె. సత్య వేణి, ఎస్. వెంకటలక్ష్మి, బి.లక్ష్మి, చల్లా వీర సత్యవేణి, ఏ. కుమారి, చిన్న బుల్లి, లావణ్య, రాము, శిరీష, పూర్ణ, పద్మ, దుర్గ, భవాని, లక్ష్మీ, గోపమ్మ సత్యవతి, వరలక్ష్మి, లోవకుమారి, మంగ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపై తాటిపల్లిలో ఇంటింటా ప్రచారం



**కె.గంగవరం పెన్ పవర్ జూలై 8 :** కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రాపురం రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా గాడితప్పిన రాష్ట్రాభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి పట్టాలెక్కిస్తున్నారని ఆయన నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీనీ తూచా తప్పకుండా నిలబెట్టుకుంటున్నా మని గత ఐదేళ్లలో ఆర్థికంగా విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని సరిదిద్దుతూ, ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పింఛన్ల పెంపు, మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే వెళ్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా త్వరలో 20 వేలు చొప్పున త్వరలోనే వారి ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల హృదయాధినేత వైయస్ రాజశేఖర్ రెడ్డి : వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 8 :** పేద ప్రజల హృదయాధినేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. 76వ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మండలంలో ఓమ్మంగి, ప్రత్తిపాడు గ్రామాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో గిరిబాబు కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. గిరిబాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, జల యజ్ఞం, ఫీజు రియంబర్స్మెంట్ అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవానికి నేనున్నానంటూ భరోసా ఇచ్చిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డిని ఆయన మరణించిన ప్రజల హృదయాల్లో ఉన్నారన్నారు. ఓమ్మంగి సర్పంచ్ తుమ్మల భవాని పేదలకు ఏర్పాటుచేసిన చీరలు పంపిణీ కార్యక్రమాన్ని గిరిబాబు ప్రారంభించి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, జడ్పిటిసి బెహరా రాజేశ్వరి, ఎంపీపీ గొల్ల కాంతి సుధాకర్, దలే చిట్టిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి



**కూనవరం,పెన్ పవర్,జూలై 8 :** మండలంలోని విద్యాలయాలను సక్రమంగా నడిపించవలసిన ఎంఈఓ1 వి వి లక్ష్మి నారాయణ బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తున్నారని మాజీ ఎంపీటీసీ మేకల నాగేశ్వరావు అన్నారు.ముల్లూరు పాఠశాలలో సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం పాఠశాలను సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు ఉన్నా, ఉపాధ్యాయులు లేరని, వర్షాలు కారణంగా పాఠశాల కురుస్తుందని అన్నారు.పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఒకరిని డిప్యూటేషన్ పై కూటూరు పాఠశాలకు పంపించి మరొకరిని అన్ డ్యూటీ లో పై చదువుల కొరకు పంపించి ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఇద్దరు ఉపాధ్యాయులను బయటకు పంపి సిఆర్ పి లతో, అటెండర్లతో పాఠశాలలను నడిపించుట వలన విద్యార్థులకు కనీస ప్రాథమిక విద్య కూడా రాకుండా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మూడు మండలాలలో ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తూ ఏ మండలంలో ఎప్పుడు విధుల్లో ఉంటాడో కూడా తెలియదని అన్నారు.తక్షణమే రెగ్యులర్ టీచర్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.ఇటువంటివి పునరావృతం కాకుండా లక్ష్మి నారాయణ పై సంబంధిత అధికారు చర్యలు తీసుకోవాలని,అధికారులు స్పందించి కురుస్తున్న పాఠశాలని మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ బొగ్గా వెంకమ్మ,ఎంపీటీసీ అమ్మాజి,విద్యా కమిటీ చైర్మన్ సోడె నాగేశ్వరావు,కట్టం ప్రభాకర్,గిరిజన సంఘం నాయకులు పాయం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పునర్వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

### విద్యాశాఖ ఆర్జెడి విజయభాస్కర్ ఆకస్మిక తనిఖీ





**గంగవరం, పెన్ పవర్ జూలై 8 :** విద్యా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయడానికి ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయభాస్కర్ మంగళవారం గంగవరం అడ్డతీగల మండలాల్లో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఈ తనిఖీ భాగంగా గంగవరం మండల విద్యా వనరుల కేంద్రం , జడ్పీ హై స్కూల్ , అలాగే అడ్డతీగల మండల విద్యా వనరుల కేంద్రం, జడ్పీ హై స్కూల్ అడ్డతీగలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు.

ప్రతి ఉపాధ్యాయుడు సమయానికి కరెక్షన్స్ పూర్తి చేసి, విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సలహాలు ఉపాధ్యాయులకు అందజేశారు. మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 నిర్వహణ, విత్నెస్ రిజిస్ట్రేషన్, ప్లాంట్ రిజిస్ట్రేషన్ ప్రగతిపై సమగ్ర సమాచారం తీసుకుని, ఏర్పాట్లు మరింత బలంగా చేపట్టాలని సూచించారు. డ్రాప్ ఔట్ విద్యార్థుల వివరాలను హెచ్ఎం లాగిన్ లో తక్షణమే అప్డేట్ చేసి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా డ్రాప్‌ఔట్స్ ఉంటే కారణాలను విశ్లేషించి, తిరిగి పాఠశాలలో చేర్చే ప్రయత్నాలు కొనసాగించాలని ఆదేశించారు.ప్రతి తరగతిలో విద్యా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి.విద్యార్థుల తోడు తల్లిదండ్రులతో సంపూర్ణ సమన్వయం ఉంచుతూ వారిని పాఠశాల కార్యకలాపాల్లో భాగస్వాములుగా మార్చుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పచ్చదనం పెంచే విధంగా ప్లాంటేషన్ కార్యక్రమాలను కొనసాగించాలని,విద్యార్థుల వ్యక్తిగత అభ్యాసం, హాజరు, ప్రగతి వివరాలను నిరంతరం అప్డేట్ చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యా నాణ్యత పెరగడం కోసం ఉపాధ్యాయులు, హెడ్‌మాస్టర్లు, విద్యా వనరుల కేంద్రాల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఉన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శకులు ఉపాధ్యాయులే కాబట్టి ప్రతి చిన్న అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా వ్యవహరించాలని స్పష్టం చేశారు. తనిఖీ సందర్భంగా పలువురు విద్యా అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్ : వైసీపీ నాయకుడు జీను వెంకటరమణ



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** పేద ప్రజల గుండె చప్పుడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని వైసీపీ నాయకుడు జీను వెంకటరమణ (జెవిఆర్) పేర్కొన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దబ్బలదిబ్బ వీధిలో గల రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం వెంకటరమణ మాట్లాడుతూ పేదవాడు గొప్పవాడు కావాలి, రైతు రాజు కావాలి అని కలగని వాటిని సాకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత ఆయనకు చెందుతుందని అన్నారు. ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకుంటూ రైతులు, రైతు కూలీలు, పేదలు సామాన్యులు నిరంతరం ఆయన్ని జ్ఞాపకం చేసుకుంటున్నారని, రాజకీయాల్లో వైయస్సార్ లాంటి నాయకుడిని చూడలేమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు రంగనాథం శ్రీనివాసరావు, జ్యోతుల నాగేశ్వరరావు, నల్లల గోవిందు, పెంట విజయ్ కుమార్, మాదిరెడ్డి సత్తిబాబు, జోగి కృష్ణ, ఉప్పిటి ప్రసాద్, దిమ్మల నాగభూషణం, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్ షణ్మోహన్ సకిలి





**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** పేదరికం లేని సమాజ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సకిలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టర్ మార్గదర్శిగా తాను స్వీకరించిన బంగారు కుటుంబాలలో మూడు కుటుంబాలను మంగళవారం ఆయన సందర్శించారు. తొలుత పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామం సుబ్బారాయుడు పేటలోని దొండపాటి ఛార్లెస్ కుటుంబాన్ని, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం ఏనుగులమ్మ తల్లి గుడి దగ్గర ఉన్న శాంతా నాగదుర్గ, ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని మాదే రమణ కుటుంబాలను ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులతో ఏకాంతంగా సమావేశమై వారి అవసరాలు, ప్రస్తుత కుటుంబ ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికీ కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక పింఛన్, తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు, ఇతర సంక్షేమ పథకాల వివరాలు గురించి ఆరా తీశారు. గృహం, కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్యం పరిస్థితి, పిల్లల చదువులు, ఉపాధి అవకాశాలు వంటి విషయాలను జిల్లా కలెక్టర్ నేరుగా కుటుంబ సభ్యులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో 1.02 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న కుటుంబాలకు సంపన్న కుటుంబాలు సాయం అందించడమే పీ4 లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను దత్తత స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న వారం రోజుల్లో ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి బంగారు కుటుంబాలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటివరకు 1710 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు స్వీకరించడం జరిగిందని ఆయన వెల్లడించారు. అనంతరం వడ్లమూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీరమణి, జిల్లా ప్రణాళిక అధికారి పి. త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, పెద్దాపురం తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో డి.శ్రీలలిత, ఎస్ఐ వి. మౌనిక, వడ్లమూరు సర్పంచ్ దేవళ్ళ దుర్గా వరలక్ష్మి, దేవళ్ళ సతీష్ పాల్గొన్నారు.

## ప్రజా హృదయాలలో చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

### - రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీమంత్రి తోట నరసింహం



**కిర్లంపూడి,పెన్ పవర్,జూలై 8 :** ప్రజా హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఘనత దివంగత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని మాజీమంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్,తోట నరసింహం అన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకొని కిర్లంపూడి మండలం పాలెం, బూరుగుపూడి గ్రామాల్లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించడమే కాకుండా అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజల హృదయాలను చూరగొన్నారన్నారు.రైతు రుణమాఫీ ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ప్రాణాలను కాపాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు తోట రాంజీ మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కట్టమూరులో సుపరిపాలనలో తొలి అడుగు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 8 :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలనే లక్ష్యంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఏడాది విజయాలను, ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న అపారమైన అనుభవం, పరిపాలనా దక్షతతో రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు దూసుకుపోయేలా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూడాలన్న తన ఆకాంక్షను విజయవంతంగా నెరవేర్చేందుకు సానుకూలమైన అడుగులు పడుతున్నాయన్నారు. అనేక పరిశ్రమలు, కంపెనీలు రాష్ట్రానికి వస్తుండడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి గుత్తుల సూర్యావతి, టిడిపి నాయకులు సానిపిన రామకృష్ణ, గుత్తుల శ్రీనివాస్, చిక్కాల సాయిరాం, పెట్ల వీరభద్రరావు, దవులూరి రాజేష్, ఉప్పిటి బాలరాజు, నంది ఉమామహేశ్వరి, భువనాసి దొరబాబు, పి. శేఖర్, గంధం రాజా, పెద్ది ధర్మరాజు, తుమ్మలపల్లి దుర్గ, ఆట్ల వీరబాబు, కొమ్మిరెడ్డి ప్రసాద్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధతో పని చేస్తోంది



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 8 :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధతో పని చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో సోమవరం ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవరం ఎత్తిపోతల పథకం ద్వారా వారు 1200 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడం జరుగుతుందన్నారు. ఎత్తిపోతల పథకం ఖర్చు నిమిత్తం డిఈ,దుర్గా గురవయ్యను అడిగి తెలుసుకున్నారు. సుమారు పది సంవత్సరాలపాటు ఎనిమిది కోట్ల రూపాయలు అవసరం అవుతాయి అని వాటికి తగినట్లు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ప్రభుత్వానికి పంపించినట్లు ఎమ్మెల్యే నెహ్రూకి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తోట రవి,తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు టిడిపి సీనియర్ నాయకులు జంపన సీతా రామ చంద్ర వర్మ ,నీటి సంఘం అధ్యక్షుడు జ్యోతుల కోటి, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడి కాశీబాబు, జట్ల సదా సాంబశివరావు,అరిజింపూడి శ్రీనివాస్,తూము కుమార్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కుర్ల చినబాబు, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్ ,జంపన రవివర్మ,జనసేన పార్టీ నాయకులు ఏనుగు పల్లి శ్రీనివాస్,ఎంపిడివో హరికృష్ణ, ఎన్ ఆర్ ఈజియస్ జేఈ కుమారి,గోవిందు,రాజేష్ ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యం : మంత్రి పార్థసారథి





**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్ /తుని, పెన్ పవర్, జూలై 8 :** రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విధేయంగా పనిచేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. మంగళవారం తుని పట్టణంలోని 11, 12, 13వ వార్డుల్లో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యతో కలిసి ఇంటింటా పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రభుత్వంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.మంత్రి మాట్లాడుతూ, "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.సూపర్ సిక్స్ హామీలు... అమలు దశలోఆగస్టు నాటికి సూపర్ సిక్స్ హామీలలో 80-90 శాతం అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వాల్లా అరకొర విధంగా కాకుండా, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబంలోని విద్యార్థికి విద్యా సహాయం అందిస్తున్నామని అన్నారు.

# ఈ సారి ఫైనల్‌కు ఆ ఇద్దరూ రావాలి.. కానీ అతడే గెలవాలి: విరాట్ కోహ్లీ





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి, టెన్నిస్ లెజెండ్ నోవాక్ జోకొవిచ్ మధ్య మంచి ఫ్రెండ్ షిప్ ఉంది. వీరిద్దరూ కలవకపోయినా 2024 జనవరిలో వీడియో ద్వారా వీరు గతంలో మాట్లాడుకున్నారు. కోహ్లీ వన్డేల్లో 50వ సెంచరీ చేసినప్పుడు కూడా జొకోవిచ్ తన ఇన్‌స్టా స్టోరీలో జొకోవిచ్ అభినందనలు తెలిపాడు. అంతేకాదు కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో "ఇన్క్రెడిబుల్ ఇన్నింగ్స్" అని జొకోవిచ్ ప్రశంసించాడు. ఇక వీరిద్దరి మధ్య ఉన్న స్పెషల్ బాండ్ కొనసాగుతోంది.

ప్రస్తుతం ఇంగ్లాండ్ లో ప్రతిష్టాత్మక వింబుల్డన్ టోర్నీ జరుగుతుంది. సోమవారం (జూలై 7) 24 గ్రాండ్ స్లామ్స్ వీరుడు నోవాక్ జొకోవిచ్ వింబుల్డన్ మ్యాచ్ చూడడానికి విరాట్ కోహ్లీ, అతని భార్య అనుష్క శర్మతో కలిసి హాజరయ్యారు. సెంటర్ కోర్ట్ రౌండ్ ఆఫ్ 16లో జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో డి మినౌర్‌పై 1-6, 6-4, 6-4, 6-4 తేడాతో జొకోవిచ్ విజయం సాధించాడు. ఈ మ్యాచ్ లో వెనకపడినప్పటికీ జొకోవిచ్ పుంజుకున్న తీరు కోహ్లీకి బాగా నచ్చింది. దీంతో మ్యాచ్ తర్వాత జొకోవిచ్ ను కోహ్లీ ప్రశంసిస్తూ ట్వీట్ చేశాడు. అద్భుతమైన మ్యాచ్.. ఇలాంటి మ్యాచ్ లు జొకోవిచ్ కే సాధ్యమంటూ కోహ్లీ తన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేసాడు.మ్యాచ్ తర్వాత కోహ్లీ జొకోవిచ్ తో ఉన్న ఫ్రెండ్ షిప్ పై స్పందించాడు. " నేను కొంతకాలంగా నోవాక్‌తో టచ్‌లో ఉన్నాను.

మేము ఒకరికొకరం మెసేజ్ లు చేసుకుంటాం. ఈ వింబుల్డన్ ఫైనల్స్ లో నోవాక్, కార్లోస్ ఫైనల్స్‌లో ఉండాలని నేను కోరుకుంటున్నాను. బహుశా నోవాక్ ఈ టైటిల్ గెలవాలని కోరుకుంటున్నాను. టైటిల్ సాధిస్తే జొకోవిచ్ కెరీర్ లో ఇది అత్యంత గొప్ప విషయం అవుతుంది. అతను అన్ని జనరేషన్స్ లో గొప్పవాడు. ప్రస్తుతం నంబర్ వన్ కాకపోయినా, అత్యధిక గ్రాండ్ స్లామ్స్ సాధించిన వ్యక్తి. అతను ఫైనల్స్‌లో కార్లోస్‌తో ఆడాలని మరియు అతను గెలవాలని నేను నిజంగా కోరుకుంటున్నాను". అని కోహ్లీ చెప్పుకొచ్చాడు.

ఆగస్టు నెలలో బంగ్లాదేశ్ తో జరగనున్న వన్డే సిరీస్ వాయిదా పడడంతో కోహ్లీ టీమిండియా తరపున అక్టోబర్ 19 న ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా టీమిండియా 3 వన్డేలు ఆడనుంది. మరోవైపు డి మినౌర్‌పై నాలుగో రౌండ్ లో గెలిచిన జొకోవిచ్.. వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాడు. క్వార్టర్ ఫైనల్ లో తబిలోతో జొకోవిచ్ తలపడాల్సి ఉంది.

# ఇంగ్లాండ్ బిగ్ స్కెచ్.. టీమిండియాను బోల్తా కొట్టించడానికి గ్రీన్ పిచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ పర్యటనలో 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య గురువారం (జూలై 10) నుంచి మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. లండన్ వేదికగా ప్రతిష్టాత్మక ఐకానిక్ లార్డ్స్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో గెలిచి ఇంగ్లండ్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిన టీమిండియా అదే ఊపును మూడో టెస్టులోనూ కొనసాగించాలని కోరుకుంటుంది. రెండో టెస్టుకు దూరమైన బుమ్రా తిరిగి రావడంతో ఈ మ్యాచ్ లో టీమిండియా ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మరోవైపు ఇంగ్లాండ్ ఈ మ్యాచ్ లో గ్రీన్ పిచ్ తయారు చేసి ఏకంగా నలుగురు స్పెషలిస్ట్ సీమర్లతో బరిలోకి దిగనున్నట్టు సమాచారం. రెండో టెస్టులో ఓడిపోయి తీవ్ర ఒత్తిడిలో ఉన్న ఇంగ్లాండ్ మూడో టెస్ట్ కోసం గట్టి ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. లార్డ్స్ టెస్ట్ కోసం ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే గ్రీన్ పిచ్ తయారు చేస్తున్నట్టు సమాచారం. తొలి రెండు టెస్టుల్లో ఫ్లాట్ వికెట్లు తయారు చేసిన ఇంగ్లాండ్ భారత బ్యాటర్లను ఆపడంలో విఫలమయ్యారు. దీంతో మూడో టెస్టుకు మాత్రం బౌలింగ్ పైనే దృష్టి పెట్టింది. క్యూరేటర్లు గ్రీన్ పిచ్ తయారు చేసి ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా పిచ్ ను మారుస్తున్నారు. ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ రిక్వెస్ట్ చేయడంతో క్యూరేటర్లు పేస్ బౌలింగ్‌కు సరిపోయే వికెట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

పిచ్‌పై ఎక్కువగా గ్రాస్‌ను ఉంచినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్లు అందుబాటులో ఉండడంతో

ఈ మ్యాచ్ లో భారత బ్యాటింగ్ కు పెద్ద పరీక్ష ఎదురు కానుంది. ఒకవేళ గ్రీన్ పిచ్ అయితే టీమిండియా సైతం నలుగురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. సుందర్ స్థానంలో బుమ్రా జట్టులోకి రానున్నాడు. సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిద్ కృష్ణ, బుమ్రా లు భారత ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకుంటారు. రెండో టెస్టులో బాగా ఆడినప్పటికీ.. పిచ్ ను దృష్టిలో పెట్టుకొని సుందర్ పై వేటు పడక తప్పదు.

# ఆస్ట్రేలియా టూర్‌కు ఇండియా.. నాలుగు నెలలకు ముందే టికెట్స్ ఖతం







**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ తో జరగబోయే వన్డే, టీ20 సిరీస్ టీమిండియా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. సిరీస్ ఆడేందుకు బంగ్లా బోర్డు సిద్ధంగా ఉన్నప్పటికీ టీమిండియాను పంపేందుకు భారత కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈ సిరీస్ సెప్టెంబర్ 2026 కు వాయిదా పడింది. బంగ్లాతో సిరీస్ పోస్ట్ పోన్ కావడంతో భారత్ తర్వాత ఆడబోయే సిరీస్ గురించి చర్చ మొదలైంది. ముఖ్యంగా వన్డే, టీ 20 సిరీస్ పై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే టీమిండియా వైట్ బాల్ సిరీస్ కోసం మరో నాలుగు నెలలు ఎదురు చూడాల్సిన పరిస్థితి.

టీమిండియా తమ తదుపరి వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో ఈ మెగా సిరీస్ ప్రారంభమవుతుంది. భారత జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించడానికి ఇంకా నాలుగు నెలల సమయం ఉన్నప్పటికీ ఈ సిరీస్ క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉండడం విశేషం. క్రికెట్ ఆస్ట్రేలియా (%జూా%) ఇప్పటికే ఎనిమిది మ్యాచ్‌లకు 90,000 కంటే ఎక్కువ టిక్కెట్లు అమ్ముడయ్యాయి. సిడ్నీలో జరగబోయే మూడో వన్డేతో పాటు కాన్‌బెర్రాలో జరిగే తొలి టీ20కి టికెట్స్ పూర్తిగా అమ్ముడయ్యాయానని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది. మెల్ బోర్న్, గబ్బాల్లో జరగబోయే టీ20 మ్యాచ్ కు సైతం ఎక్కువగా టికెట్స్ అమ్ముడు పోయాయయని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. %జూా% ప్రకారం, ఇప్పటివరకు అమ్ముడైన టిక్కెట్లలో 16 శాతానికి పైగా భారతీయ అభిమానుల సంఘాలు కొనుగోలు చేశాయి. 2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది.అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. కోహ్లీ, రోహిత్ లను ఇకపై ఆస్ట్రేలియాలో చూడబోతున్నాం. 2027లో సౌతాఫ్రికా వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ కు వీరిద్దరూ ఆడి తమ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతుంది.

# సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లా దూసుకెళ్తున్న అనిల్!

భోళా శంకర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి లైనప్ చాలా సాలిడ్ గా ఉంది. ఓ వైపు యంగ్ డైరెక్టర్ వశిష్టతో సోషియా ఫాంటసీ డ్రామాగా విశ్వంభరను చేస్తున్న చిరు, మరోవైపు టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది వెంకీతో కలిసి సంక్రాంతి కి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న అనిల్, ఇప్పుడు మెగాస్టార్ తో సినిమా చేస్తున్నారు.

అసలే అనిల్ రావిపూడికి మంచి కామెడీ సినిమాలు తీసి



ఆడియన్స్ ను అలరిస్తారని పేరుంది. ఇప్పుడు అతనికి చిరంజీవి లాంటి కామెడీ టైమింగ్ ఉన్న హీరో దొరికితే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో ప్రత్యేకంచి చెప్పనక్కర్లేదు. చిరు కెరీర్ లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే అనిల్ రావిపూడి రెండు షెడ్యూల్స్ ను పూర్తి చేశారు. ఇప్పుడు మెగా157కు సంబంధించిన మూడో షెడ్యూల్ కు మేకర్స్ ప్లాన్ చేశారు. అందులో భాగంగానే జులై 8న మెగా157 మూడో షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభం కానుంది. హైదరాబాద్ లో కొన్ని రోజుల షూటింగ్ తర్వాత చిత్ర యూనిట్ కేరళకు వెళ్లనుందని తెలుస్తోంది. జులై 22కు మెగా157 మూడో షెడ్యూల్ ను పూర్తి చేయనున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఫిల్మ్ మేకింగ్ లో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అని పేరున్న అనిల్ రావిపూడి మెగా157ను మరింత స్పీడుగా తెరకెక్కిస్తున్నారు. అలా అని క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని తెలుస్తోంది. తన గత సినిమాల కంటే మెరుగ్గా ఈ సినిమాను క్వాలిటీతో తెరకెక్కిస్తున్నారు అనిల్ రావిపూడి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. మెగా157ను సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.



నర్గీస్ ఫక్రీ నలుపు రంగులో కలర్ ఫుల్ కలకలం రేపుతోంది



మీనాక్షి చౌదరి సిల్వర్ డ్రెస్‌లో అదరగొట్టింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com